# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 279, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) సోమవారం - 23- డిసెంబర్ - 2024


## రష్యాలో 9/11 తరహా దాడి!

భవనాలను డ్రోన్లతో ఢీకొట్టించిన ఉక్రెయిన్

అమెరికాలోని ప్రపంచ వాణిజ్య సంస్థ జంట ఆకాశహర్మ్యాలను విమానాలు ఢీకొట్టిన దాడి ఘటన వీడియో విశ్వవ్యాప్తంగా నాడు వైరల్ అయింది.



కజాన్: అమెరికాలోని ప్రపంచ వాణిజ్య సంస్థ జంట ఆకాశహర్మ్యాలను విమానాలు ఢీకొట్టిన దాడి ఘటన వీడియో విశ్వవ్యాప్తంగా నాడు వైరల్ అయింది.

మిగతా 2లో

## చమురు, గ్యాస్ మా దగ్గరే కొనాలి

లేదంటే పన్నుల కొరడా ఝుళిపిస్తా

ఈయూకు

డొనాల్డ్ ట్రంప్ హెచ్చరిక



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష పదవిని చేపట్టబోతున్న డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికల పర్వం కొనసాగుతున్నది. పన్నులు తగ్గించాలని ఇటీవల భారత్‌ను హెచ్చరించిన మిగతా 2లో

## అప్పు మీద చర్చించడానికి ఇప్పటికీ నేను రెడీ

మరి నీ తమ్ముడిని ఎందుకు అరెస్టు చేయలేదు..

సీఎం రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీశ్‌రావు

రుణమాఫీపై సీఎం రేవంత్‌తో చర్చకు సిద్ధం

గత ప్రభుత్వం రూ.6.40 లక్షల కోట్లు అప్పు చేసిందన్న రేవంత్ రెడ్డి

సీఎం గోబెల్స్ ను మించిపోయారన్న హరీశ్ రావు



హైదరాబాద్: బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పదేళ్లలో రూ.6.40 లక్షల కోట్ల అప్పులు చేశారని ఇవాళ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించడం తెలిసిందే. అప్పులు చేసి కూడా ఇంకా సిగ్గులేకుండా మాట్లాడుతున్నారని... కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1.27 లక్షల కోట్ల అప్పు చేసిందని అంటున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికే మేం అప్పులు చేయాల్సి వస్తోందని బీఆర్ఎస్ పై ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో, మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డిపై విమర్శనాస్త్రాలు సంధించారు. అబద్ధాలు చెప్పడంలో ముఖ్యమంత్రి గోబెల్స్ ను మించిపోయాడని అన్నారు.

మిగతా 2లో

## ఇందిరమ్మ ఇళ్లలో దళిత క్రైస్తవులకు ప్రాధాన్యత

### కాంగ్రెస్ పార్టీ పదవుల్లోనూ సముచిత స్థానం కల్పిస్తాం

ఎల్బీ స్టేడియంలో క్రిస్మస్ వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి

సినిమా వాళ్లు స్పెషలా?: సీఎం రేవంత్

వారిని ప్రత్యేకంగా పరిగణించే చట్టాలేమీ లేవు.. అసెంబ్లీలో సీఎం రేవంత్ వ్యాఖ్యలు

పోలీసులు అనుమతి నిరాకరించినా అల్లు అర్జున్ రోడ్ షో చేశారు

తొక్కిసలాట జరిగి ఒకరు చనిపోయినా.. అభిమానులకు చేతులు ఊపుతూ వెళ్లారు

అరెస్టు కోసం వెళ్లిన పోలీసులతోనూ దురుసుగా ప్రవర్తించారు


తల్లి చనిపోయి, కొడుకు బ్రెయిన్‌డెడ్ అయినా బాధిత కుటుంబాన్ని పరామర్శించలేదు

మానవత్వం లేకుండా వ్యవహరించిన వారిని ఏమనాలి?.. సినీ పరిశ్రమను ప్రోత్సహిస్తాం.. కానీ ప్రాణాలు పోతుంటే ఊరుకోవాలా?

అల్లు అర్జున్‌కు ఏమైనా కాలుపోయిందా, కన్ను పోయిందా?.. ఒక్కరోజు జైలుకెళితేనే అంత మంది పరామర్శించారు

చావుబతుకుల్లో ఉన్న పిల్లాడిని ఎవరూ పరామర్శించలేదని మండిపాటు

తొక్కిసలాట ఘటనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారకులైన వారిని విడిచిపెట్టబోమన్న సీఎం




హైదరాబాద్: సినిమా వాళ్లకు మానవత్వం లేకపోవడాన్ని ఏమనాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. సినీ పరిశ్రమ తీరు అమానవీయమని.. ఎవరి ప్రాణాలైనా పోయిన తర్వాత ప్రత్యేక హక్కు కావాలంటే దొరకదని పేర్కొన్నారు. కేవలం ఒక్కరోజు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన హీరోను పరామర్శించిన సినీ పరిశ్రమ పెద్దలు... బాధిత కుటుంబీకులను కనీసం పరామర్శించలేదని మండిపడ్డారు. సాధారణ ప్రజల ప్రాణాలు కాపాడటం తమకు ప్రధానమని.. ప్రాణాలు పోయేందుకు ఎవరు కారణమైనా విడిచిపెట్టబోమని హెచ్చరించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా కారణమైన వారిని విచారించి మిగతా 2లో

## 25 నుంచి వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాలు నిర్వహించండి



- దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.
- 30లోపు పోలింగ్ బూత్, మండల స్థాయి కమిటీలను నియమించండి
- పార్టీ నాయకుల సమావేశంలోద కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, : దివంగత ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేయాలని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. పోలింగ్ బూత్ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జాతీయ నాయకత్వం పిలుపు మేరకు వాజ్‌పేయి మిగతా 2లో

## అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం.. దేశప్రజలకు రక్షణ కవచం



- వారిద్దరూ క్షమాపణ చెప్పేదాకా పోరాటం
- నెహ్రూ క్యాబినెట్లో ఉన్న అంబేద్కర్‌ను అవమానించినందుకే రాహుల్ పోరాటం
- దళితుడిని పార్టీ అధ్యక్షుడిగా నియమించిన చరిత్ర సోనియా, రాహుల్‌ది
- హిందూ, ముస్లిం, సమస్త కులాలు, జాతుల సమైక్యతనే రాహుల్ ఆకాంక్ష

సంగారెడ్డి, : "స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందరికీ అందేలా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశప్రజలకు ఒక రక్షణ కవచంలా మారింది. మిగతా 2లో

## పుష్ప-2 సినిమాతో ఆఖరు... అవన్నీ ఆపేస్తున్నాం

కిమ్స్ ఆసుపత్రికి వెళ్లిన మంత్రి కోమటిరెడ్డి

చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ కు పరామర్శ

అనంతరం మీడియాతో మాట్లాడిన మంత్రి

ఇకపై తెలంగాణలో బెనిఫిట్ షోలకు అనుమతి ఇవ్వబోమని వెల్లడి

సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టీకరణ

సందేశాత్మక, తెలంగాణ చరిత్రపై సినిమాలకే నామమాత్రంగా టికెట్ రేట్లు పెంచుతాం

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో గాయపడ్డ బాలుడికి పరామర్శ

తన సొంత ఫౌండేషన్ నుంచి బాలుడి తండ్రికి రూ. 25 లక్షల చెక్కు అందజేత



రాంగోపాల్‌పేట్:సంధ్య థియేటర్ తొక్కిసలాటలో తీవ్ర గాయాలతో ఆసుపత్రిపాలైన బాలుడు శ్రీతేజ్ ను తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ సాయంత్రం పరామర్శించారు. అనంతరం ఆయన ఆసుపత్రి వెలుపల మీడియాతో మాట్లాడారు. పుష్ప-2 ప్రీమియర్ షో చూసేందుకు రేవతి అనే మహిళ తన భర్త, కుమారుడితో శ్రీతేజ్ థియేటర్ వద్దకు వచ్చారని, అదే సమయంలో అల్లు అర్జున్ రావడంతో ఆయనను చూసేందుకు జనం ఎగబడ్డారని కోమటిరెడ్డి వెల్లడించారు. మిగతా 2లో

## బంధం బలోపేతం

### ప్రధాని నరేంద్ర మోదీ కువైట్ పర్యటన ప్రారంభం

కువైట్ రాజు షేక్ మెషల్ అల్‌అహ్మద్ అల్ జబేర్ అల్ సబా ఆహ్వానం మేరకు ఆయన కువైట్‌లో అడుగుపెట్టారు.

ద్వైపాక్షిక చర్చలు

కీలక రంగాల్లో ఒప్పందాలకు అవకాశం

43 ఏళ్ల తర్వాత కువైట్‌లో కాలుమోపిన భారత ప్రధాని



కువైట్ సిటీ: రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గల్ఫ్ దేశమైన కువైట్‌కు చేరుకున్నారు. మిగతా 2లో

## క్షయ నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమం



- 9 జిల్లాల్లో వంద రోజుల పాటు నిర్వహణ
- 26 సంచార పరీక్ష ల్యాబ్‌ల ఏర్పాటు
- మంత్రి దామోదర రాజనర్సింహా
- కేంద్రమంత్రి నిర్వహించిన వీసీలో వెల్లడించిన మంత్రి

హైదరాబాద్, : దేశంలో 2025 చివరి నాటికి క్షయ (టీబీ)ని పూర్తిగా నిర్మూలించాలన్న లక్ష్యానికి మిగతా 2లో

## ఓటుకు నోటు దొంగ చెప్పినవన్నీ అబద్ధాలే

సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి కేటీఆర్ రిక్వెస్ట్..!

సబ్ కమిటీ వేసింది రైతుబంధు ఎగ్గొట్టేందుకే..

రైతుబంధు విషయంలో సీఎం రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు.

ఆయన ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ అని.. ఆయన చెప్పినవన్నీ అబద్ధాలేనన్నారు.

'ఆ నాలుగు నెలలను లెక్కలోకి తీసుకొని.. అయినా రెండోవిడత రైతుబంధు ఇచ్చారు.. అవన్నీ దుర్వినియోగమయ్యాయని ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతున్నది.

కంది, పత్తిని పండించే రైతులకు రేపటి రోజున మీరు రెండో పంటకు రైతుబంధు ఇవ్వరా? పత్తి రైతులు 45లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నరు.



హైదరాబాద్: రైతుబంధు విషయంలో సీఎం రేవంత్ చెప్పినవన్నీ అబద్ధాలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఆయన ఓటుకు నోటు కేసులో మిగతా 2లో

## రాష్ట్రంలో ఇప్పటికీ కుల వివక్ష కొనసాగుతోంది



- గ్రామాల్లో ఇప్పటికీ కూడా కుల వివక్షత, అంటరానితనం , రెండు గ్లాసుల పద్ధతి ఇంకా కొనసాగుతోందని, గుళ్లు, దేవాలయాల్లోకి దళితులను రానివ్వడం లేదని బీఆర్ఎస్? ఎంఎల్?సీ కల్వకుంట్ల కవిత శాసన మండలి దృష్టికి తీసుకుని వచ్చారు.
- విధాన మండలి ప్రారంభం కాగానే స్పెషల్మెన్షన్ అంశాన్ని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి అనుమతించగా.. ఎమ్మెల్సీ కవిత ఈ అంశాన్ని సభ ముందు ఉంచారు.

గ్రామాల్లో ఇప్పటికీ కూడా కుల వివక్షత, అంటరానితనం , రెండు గ్లాసుల పద్ధతి ఇంకా కొనసాగుతోందని, గుళ్లు, దేవాలయాల్లోకి దళితులను రానివ్వడం లేదని మిగతా 2లో

# ఇందిరమ్మ ఇళ్లలో దళిత క్రైస్తవులకు ప్రాధాన్యత

శిక్షించే వరకు విడిచిపెట్టబోమని ప్రకటించారు. శనివారం అసెంబ్లీలో రైతుభరోసాపై స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. "సంధ్య థియేటర్ తొక్కిసలాట విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అతిగా స్పందించిందన్నట్టుగా ప్రచారం జరుగుతోంది. ఒక మహిళ చనిపోగా, ఒక బాలుడు కోమాలో, మరొకరు తొక్కిసలాటలో ఇరుక్కుపోతే.. ఆ హీరో కనీసం పట్టించుకోకుండా అభిమానులకు చేతులు ఊపుతూ వెళ్లడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి?"అని పేర్కొన్నారు. దీంతో సీఎం రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుంటూ సుదీర్ఘంగా మాట్లాడారు. ఈ వివరాలు ఆయన మాటల్లోనే.. "ఈ అంశం సభలో చర్చకు వస్తుందని అనుకోలేదు. డిసెంబర్ 4న పుష్ప%-%2 విడుదల సందర్భంగా హీరో, హీరోయిన్ వస్తారని బందోబస్తు కల్పించాలని డిసెంబర్ 2న సంధ్య టాకీస్ వాళ్లు చిక్కడపల్లి పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తు చేశారు. ఆ ప్రాంతంలో రద్దీతోపాటు సంధ్య థియేటర్‌లోకి వెళ్లడానికి, బయటికి రావడానికి ఒకే గేటు ఉన్న కారణంగా సెక్యూరిటీ కల్పించలేమని అనుమతి నిరాకరిస్తూ 3న అక్కడి సీఐ సమాధానమిచ్చారు. అయినా 4న రాత్రి 9 గంటల ప్రాంతంలో అల్లు అర్జున్ ఆర్టీసీ క్రాస్‌రోడ్డు మీదుగా తన కారు రూఫ్‌టాప్ ఓపెన్ చేసి రోడ్‌షో నిర్వహిస్తూ థియేటర్‌కు వచ్చారు. తీవ్ర ట్రాఫిక్ రద్దీ ఉన్న ఆ ప్రాంతంలో వేలమంది ఒకచోట చేరడంతో పరిస్థితి అదుపు తప్పింది. అల్లు అర్జున్ 50, 60 మంది ప్రైవేట్ సెక్యూరిటీ అడ్డుగా ఉన్న వారిని తోసేయడం తొక్కిసలాటకు దారితీసింది. రేవతి అనే మహిళ, శ్రీతేజ్ అనే బాలుడు స్పృహ తప్పినట్టుగా పోలీసులు గుర్తించారు. అప్పటికే రేవతి మరణించగా, శ్రీతేజ్ బ్రెయిన్‌డెడ్‌గా వైద్యులు ప్రకటించారు.

**పోలీసులు చెప్పినా పట్టించుకోలేదు**

ఏసీపీ ఆ రోజు రాత్రి 11 గంటల సమయంలో సంధ్య థియేటర్‌కు వెళ్లి పరిస్థితి బాగో లేదని.. హీరోను అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరినా పూర్తి సినిమా చూస్తానంటూ ఆయన పట్టించుకోలేదు. తర్వాత డీసీపీ వెళ్లారు. వెంటనే వెళ్లిపోకపోతే అరెస్ట్ చేయాల్సి ఉంటుందని హెచ్చరించడంతో బయటికి వచ్చారు. ఇంత ప్రమాదం జరిగి, ఒకరు చనిపోయాక కూడా హీరో కారు రూఫ్‌టాప్ ఓపెన్ చేసి అభిమానులకు చెయ్యి ఊపుతూ వెళ్లారంటే... ఆయన ఎలాంటి మనిషి అనుకోవాలి? నేను సీఎం కుర్చీలో కూర్చుని మౌనంగా ఉండలేను.

**ఇంటికెళ్లిన పోలీసులతో దురుసుగా..**

తొక్కిసలాట ఘటనపై పోలీసులు కేసు పెట్టారు. కొందరిని అరెస్ట్ చేశారు. కొన్నిరోజుల తర్వాత హీరో నివాసానికి కూడా వెళ్లి తమ వెంట రావాల్సిందిగా కోరారు. కానీ పోలీసులపై వారు దురుసుగా ప్రవర్తించారు. దీనికి సంబంధించిన వీడియోలు కూడా ఉన్నాయి. ఆ హీరోను పోలీసుస్టేషన్‌కు తీసుకెళ్లగానే... నా రాజకీయ మిత్రుల కోసం కేసు పెట్టానంటూ సోషల్ మీడియాలో కొన్ని రాజకీయపార్టీల వారు నన్ను పైశాచికంగా, నీచంగా తిడుతూ పోస్టులు పెట్టారు.

**బాధితులను కనీసం పరామర్శించలేదు**

శ్రీతేజ్ తండ్రి నెలకు రూ.30 వేలు సంపాదించే మామూలు ఉద్యోగి. కొడుకు ఆ హీరో అభిమాని కావడంతో.. స్పెషల్ షో కోసం ఒక్కో టికెట్‌కు రూ.మూడేసి వేల చొప్పున రూ.12 వేలు పెట్టి కొన్నారు. తల్లి రేవతి చనిపోయి, అబ్బాయి తీవ్ర అస్వస్థతకు గురై 11 రోజులు గడిచినా ఆ కుటుంబ సభ్యులను హీరో, ప్రొడ్యూసర్, మరెవరూ పరామర్శించలేదు. ఇది ఏరకమైన మానవత్వం? ఇలా వ్యవహరించే వారిని ఏమనాలి? విధి నిర్వహణలో భాగంగా హీరోను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళితే.. పదేళ్లు మంత్రిగా ఉన్న ఓ వ్యక్తి, ఉద్యమాల టైంలో షూటింగ్‌లు జరపొద్దంటూ దాడులు చేసిన వ్యక్తి విమర్శలు చేస్తారు. ఈ హీరో భగవత్ స్వరూపుడు, ఆయనను పోలీసులు ముట్టుకుంటారా? అసలేం జరుగుతోంది? అంటారు. అంటే మీ స్నేహితులైతే అరెస్ట్ చేయొద్దా? వారేం చేసినా మాఫీనా?

**ప్రత్యేక రాయితీలిచ్చింది మా సర్కారే కదా!**

సినీ పరిశ్రమను ప్రోత్సాహించాలని ఆ సినిమాకు టికెట్ రేట్ల పెంపు, స్పెషల్ షోలకు అనుమతినిచ్చింది మా ప్రభుత్వమే. అయితే ఇలా ప్రోత్సహించే క్రమంలో ప్రాణాలు తీసే ఘటనలు జరిగినా ఏమీ చేయకూడదంటే ఎలా? అంటే ఫిల్మ్‌స్టార్, సూపర్‌స్టార్, రాజకీయ ప్రముఖులు ఎవరినైనా హత్యచేసినా... వారిని ప్రాసిక్యూట్ చేయొద్దని ఏదైనా ప్రత్యేక చట్టం ఉంటే చెప్పండి పాటిస్తాం.

**సినీ ప్రముఖులను సూటిగా అడుగుతున్నా..**

తల్లి చనిపోయింది, పిల్లవాడు బ్రెయిన్‌డెడ్ అయ్యి కోమాలో ఉంటే ఒక్కరైనా వెళ్లారా? సినీ ప్రముఖులను సూటిగా అడుగుతున్నా.. ఆ సినీ హీరోకు ఏమైంది కాలు పోయిందా? చెయ్యి పోయిందా? కన్ను పోయిందా? కిడ్నీలు దెబ్బతిన్నాయా? ఏమైంది.. వెళ్లి పరామర్శించడానికి.. అదే చావుబతుకుల్లో ఉన్న పిల్లవాడిని ఒక్కరూ పరామర్శించలేదు. ఇది సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి.

**హీరో అయితే అర్ధరాత్రి జైలు నుంచి వదిలిపెట్టాలా?**

హీరోకు హైకోర్టు బెయిల్ ఇచ్చింది. ఆయనను అర్ధరాత్రి 11, 12 గంటలకు విడుదల చేయాలని చాలా మంది గట్టిగా కోరారు. అర్ధరాత్రి జైలు నుంచి వదిలేందుకు చట్టంలో ఏదైనా వెసులుబాటు ఉందా? సినీహీరో కాబట్టి అర్ధరాత్రి వదిలిపెట్టాలంటే ఎలా? కొన్ని రాజకీయ పార్టీల నేతలు, పదేళ్లు మంత్రిగా ఉన్న వారు ఆ హీరోపై కేసు పెట్టడాన్ని తప్పుబడుతున్నారు. హీరో కాబట్టి ఏం చేసినా చెల్లుతుందా? మేం అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి అనుగుణంగా చట్టం, న్యాయం ప్రకారం నడిపిస్తాం" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో దళిత క్రైస్తవులకు ప్రాధాన్యత ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ పదవుల్లోనూ వారికి తగిన స్థానం కల్పిస్తామని చెప్పారు. రాష్ట్రంలో అన్ని మతాలను సమానంగా చూడడమే తమ ప్రభుత్వ విధానమని తెలిపారు. ఎల్బీస్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు సీఎం ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కేకు కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 'తెలంగాణ ప్రజలకు డిసెంబర్ ఒక అద్భుతమైన మాసం. ఇదే నెలలో ఏసుక్రీస్తు పుట్టారు. ప్రత్యేక రాష్ట్ర ప్రకటన ఈ నెలలోనే వచ్చి%శీ%ది. కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ఎంతో ఉత్సాహాన్నిచ్చే నెల కూడా ఇదే. ఎందుకంటే పార్టీ నేత సోనియాగాంధీ పుట్టిన రోజు కూడా ఈ నెలలో ఉంది. మా ప్రభుత్వం ఏర్పాటైంది కూడా డిసెంబర్‌లోనే'అని గుర్తుచేశారు.

**క్రిష్టియన్ మిషనరీల సేవలు అద్భుతం**

నిన్ను నువ్వు ప్రేమించుకో, పొరుగువారిని ప్రేమించు అన్న ఏసుక్రీస్తు బోధనలు అనుసరిస్తే జీవితం ప్రశాంతంగా గడిచిపోతుందని సీఎం అన్నారు. మానవ సమాజానికి అత్యంత ప్రధానమైన విద్య, వైద్యం అందించటంలో క్రైస్తవ మిషనరీలు ప్రభుత్వాలతో పోటీ పడుతున్నాయని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ పదవుల్లోనూ దళిత క్రైస్తవులకు అవకాశం కల్పిస్తామని, ఆసక్తి ఉన్నవాళ్లు పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌కు వివరాలు ఇవ్వాలని సూచించారు. సంక్రాంతి తర్వాత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తామని, వారిలో దళిత క్రైస్తవులకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. గ్రామ, మండల, జిల్లా కమిటీల్లో వారి కోటా తప్పకుండా వారితోనే భర్తీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం, పొంగులేటి పాల్గొన్నారు.

# అప్పు మీద చర్చించడానికి ఇప్పటికీ నేను రెడీ

"కాంగ్రెస్ మంత్రులు ఒక్కరూ సరైన మాట మాట్లాడరు... జూపల్లి రూ.8 లక్షల కోట్లు అంటాడు, ముఖ్యమంత్రేమో రూ.6 లక్షల కోట్లు అంటాడు... ఉప ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రేమో ఒకరోజు రూ.7.11 లక్షల కోట్లు అంటారు, మరుసటిరోజు అసెంబ్లీకి వచ్చి రూ.6.70 లక్షల కోట్లు అంటారు... అసలు కథ ఏంటంటే... ఆ అప్పు రూ.4.17 లక్షల కోట్లు మాత్రమే. ఇదే మాట నిన్న నేను అసెంబ్లీలో కూడా చెప్పాను. అప్పు ఉన్నది రూ.4.17 లక్షల కోట్లే... ఇది తప్పు అయితే, ఎలా తప్పో చెప్పండి అని నిలదీస్తే... డిప్యూటీ సీఎం నోరు విప్పకుండా తలదించుకుని సభ నుంచి వెళ్లిపోయారు. ఇప్పుడు కూడా అప్పు మీద చర్చించడానికి నేను రెడీ" అంటూ కాంగ్రెస్ సర్కారుకు సవాల్ విసిరారు. తెలంగాణ రాష్ట్రంలో రుణమాఫీ అంశానికి సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో తాను చర్చకు సిద్ధంగా ఉన్ననాని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావు సవాల్ విసిరారు. అసెంబ్లీలో సీఎం చేసిన ప్రసంగంలో అన్నీ అబద్ధాలే చెప్పారని, అబద్ధాల్లో ఆయన గిన్నిస్‌బుక్‌లోకి ఎక్కుతారని ఎద్దేవా చేశారు హరీష్.రుణమాఫీ, రైతు భరోసా, బోనస్‌లపై క్లారిటీ ఇవ్వలేదని, ఏడాది దాటినా రుణమాఫీ పూర్తి చేయలేదని విమర్శించారు. ఇక సంధ్య థియేటర్ ఘటన చాలా బాధాకరమన్న హరీష్.. వాంకిడి హాస్టల్‌లో విషాహారం తిని బాలిక చనిపోయిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఆ సమయంలో బాలిక కుటుంబాన్ని ఎవరూ పరామర్శించలేదన్నారు. ఒక వ్యక్తి సీఎం సోదరుడి కారణంగా చనిపోతే చర్యలు మాత్రం శూన్యమని మండిపడ్డారు హరీష్.అల్లు అర్జున్ వ్యవహారంలో సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో మాట్లాడిన తీరుపై హరీశ్‌రావు స్పందించారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనను తాము సమర్థించడం లేదని తెలిపారు. అక్కడ ఒక మహిళ చనిపోవడాన్ని బీఆర్ఎస్ ఖండిస్తుందని పేర్కొన్నారు. ఇంత మాట్లాడుతున్నావ్ కదా.. ఇవాళ చట్టం కాంగ్రెస్‌కు, రేవంత్ రెడ్డికి చుట్టమైందా అని ప్రశ్నించారు.నీ సొంత ఊరు కొండారెడ్డిపల్లెలో సాయిరెడ్డి అనే మాజీ సర్పంచ్.. నీ తమ్ముడి వాళ్లే ఆత్మహత్య చేసుకుంటున్నానని సూసైడ్ రాస్తే అతన్ని ఎందుకు అరెస్టు చేయవని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. నీ తమ్ముడికో రూల్.. ప్రజలకో రూల్ ఉంటుందా అని నిలదీశారు. నీ తమ్ముడిని ఎందుకు అరెస్టు చేయలేదని అడిగారు. నువ్వు ముఖ్యమంత్రిగా ఉన్నావు కాబట్టి నీ తమ్ముడికి చట్టం చుట్టమైందా అని మండిపడ్డారు. కనీసం ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు.. కేసు నమోదు చేయలేదు.. వాళ్లను బెదిరించి, భయభ్రాంతులకు గురి చేశావు కదా అని మండిపడ్డారు.ఏదో ప్రజల మీద ప్రేమ ఉన్నట్లు మాట్లాడుతున్నాడని సీఎం రేవంత్ రెడ్డి మీద విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నాణ్యమైన అన్నం పెట్టడం చేతగాకపోవడంతో వాంకిడి హాస్టల్‌లో శైలజ అనే గిరిజన విద్యార్థిని 12 రోజులు నిమ్స్ ఆస్పత్రిలో ప్రాణాలతో కొట్టుమిట్టాడి, పోరాడి శ్వాస విడిచిందని గుర్తుచేశారు. మరి ఆ శైలజను పరామర్శించేందుకు రేవంత్‌కు ఒక్క నిమిషం టైమ్ దొరకలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ మంత్రులకు ఒక్క నిమిషం దొరకలేదా అని మండిపడ్డారు. చివరకు గిరిజన విద్యార్థి చనిపోతే అంత్యక్రియలకు వెళ్లకుండా బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోవా లక్ష్మిని అర్ధరాత్రి 12గంటలకు అరెస్టు చేశారని విమర్శించారు. ఇదేనా నీ ప్రజా పాలన అని మండిపడ్డారు.ప్రేమ అందరి మీద ఉండాలి కదా.. నీకు అవసరమైతే ప్రేమ లేకపోతే విషమా అని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శైలజను ఎందుకు పరామర్శించలేదు.. శైలజ కుటుంబాన్ని ఎందుకు ఆదుకోలేదు.. శైలజ అంత్యక్రియలకు వెళ్లకుండా మా ఎమ్మెల్యేను అరెస్టు చేశారని ప్రశ్నించారు.రేవంత్ రెడ్డిది అంతా మొసలి కన్నీరు.. డ్రామా అని హరీశ్‌రావు విమర్శించారు. అవసరానికో పాట పాడుతడు. మాట మాట్లాడతాడని అన్నారు. రేవంత్ రెడ్డిలో నిజాయితీ లేదని అన్నారు.

## పుష్ప-2 సినిమాతో ఆఖరు... అవన్నీ ఆపేస్తున్నాం

ఈ తొక్కిసలాటలో రేవతి, అమె కుమారుడు కిందపడిపోయారని... రేవతి మృతి చెందగా, శ్రీతేజ్ బాగా దెబ్బలు తగిలాయని వివరించారు. ఇంత జరిగినా హీరో గానీ, నిర్మాత గానీ ఏమీ పట్టించుకోకుండా వెళ్లి థియేటర్ బాల్కనీలో కూర్చుని సినిమా చూశారని కోమటిరెడ్డి ఆరోపించారు. థియేటర్ బయట పరిస్థితి ఏమీ బాగా లేదు సార్... మీరు వెళ్లిపోండి అని ఏసీపీ చెప్పినా వినిపించుకోకపోవడంతో, డీసీపీ వెళ్లి గట్టిగా మందలింపు ధోరణితో చెప్పాల్సి వచ్చిందని అన్నారు. అయినప్పటికీ, సినిమా అయిపోయే దాకా చూసి, మళ్లీ వాహనం రూఫ్ టాప్ నుంచి చెయ్యి ఊపుకుంటూ వెళ్లారని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. "అక్కడ రేవతి, ఆమె బిడ్డ పరిస్థితి గురించి సినిమా వాళ్లు ఎవరూ పట్టించుకోలేదు. సినిమా చూడ్డానికి వచ్చిన వాళ్లు స్పందించడంతో, ఆమెను, ఆమె కొడుకును ఆసుపత్రికి తరలించారు. రేవతి చనిపోయింది. ఆమె కొడుకు చికిత్స పొందుతున్నాడు. ఇవాళ ఆ బిడ్డను చూసేందుకు ఆసుపత్రికి వచ్చాను. డాక్టర్లతోనూ, ఆసుపత్రి యాజమాన్యంతోనూ మాట్లాడాను. వెంటిలేటర్ తీసేసి, గొంతు వద్ద రంధ్రం చేసి శ్వాస అందిస్తున్నారు. పైపుల ద్వారా ఆహారం అందిస్తున్నారు... అబ్బాయి చాలా బలహీనంగా ఉన్నాడు. మృతి చెందిన రేవతికి ఆత్మశాంతి కలగాలని, ఆమె కుమారుడు త్వరగా కోలుకోవాలని భగవంతుడ్ని ప్రార్థిస్తున్నాను. ఆ రోజున పోలీసుల అనుమతి లేకుండానే చిత్రబృందం థియేటర్ వద్దకు వచ్చింది. హీరో కాన్వాయ్ తో పాటు అనేకమంది బౌన్సర్లు థియేటర్ వద్దకు వచ్చారు. ప్రేక్షకులను బౌన్సర్లు నెట్టివేశారు. ఇక మీదట సినిమాల ప్రీమియర్ షోలకు అనుమతిచ్చే విషయంపై సమీక్ష చేపడతాం. ఎంత బడ్జెట్ పెట్టి సినిమా తీసినా, టికెట్ల రేట్లు పెంచుకోవడంపై ఆచితూచి నిర్ణయం తీసుకుంటాం. దేశ స్వాతంత్ర్యానికి సంబంధించిందా? లేక, తెలంగాణ ఉద్యమానికి సంబంధించిందా? లేకపోతే, డ్రగ్స్ మీద, ఇతర సమస్యల మీద ప్రజలకు సందేశం ఇచ్చే సినిమానా? అనే విషయాలు ఆలోచించి, అది కూడా నామమాత్రంగానే టికెట్ రేట్లు పెంచుకునేందుకు అనుమతిస్తాం. బెనిఫిట్ షోలకు అనుమతించే ప్రశ్నే లేదు. ఇలాంటివన్నీ పుష్ప-2తోనే ఆపేస్తున్నాం. పుష్ప-2 చిత్రం బాగుంటే అందరూ చూడండి... నేను కూడా చూశాను. ఇకపై దేవుళ్ల సినిమాలు, చరిత్రకు సంబంధించిన సినిమాలు, రాజుల సినిమాలు, తెలంగాణ ఉద్యమ సినిమాలు తప్ప ఇతర తెలుగు సినిమాలు చూడదలచుకోలేదు. ఎందుకంటే... మూడున్నర గంటలు ఉండే సినిమా చూసే బదులు చాలా పనులు చేసుకోవచ్చు. ఆ సినిమా చూసిన తర్వాత మన యువకులు కూడా చెడిపోతారు" అని మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణలో ఇకపై ఎంత పెద్ద బడ్జెట్‌తో రూపొందించే సినిమాలకైనా బెనిఫిట్ షోలను అనుమతించబోమని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు. అలాగే టికెట్ రేట్ల పెంపుపై ఆచితూచి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సందేశాత్మక చిత్రాలతోపాటు తెలంగాణ పోరాటం, ఉద్యమం, చారిత్రక అంశాలపై రూపొందించే సినిమాలకు నామమాత్రంగా టికెట్ రేట్ల పెంపునకు అనుమతిస్తామని తెలిపారు.సంధ్య థియేటర్‌లో ఇటీవల జరిగిన తొక్కిసలాట ఘటనలో గాయపడి సికింద్రాబాద్ కిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను శనివారం సాయంత్రం ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీతేజ్‌కు గొంతులో పైపులు వేసి ఆహారం అందిస్తున్నారని.. ప్రస్తుతం చాలా బలహీనంగా ఉన్నాడన్నారు. అతను కోలుకోవడానికి ఏడాదికిపైగా సమయం పట్టొచ్చని వైద్యులు అంటున్నారన్నారు.బాలుడు కోలుకొనే వరకు ప్రభుత్వం ఆస్పత్రి ఖర్చులు భరిస్తుందని చెప్పారు. 'కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్' ద్వారా రూ. 25 లక్షల చెక్కును బాలుడి తండ్రి భాస్కర్‌కు అందించారు. భాస్కర్‌కు ఆత్మస్థైర్యం అందించడంతోపాటు ఆయన కుటుంబానికి అండగా ఉంటామని చెప్పేందుకు సీఎం రేవంత్ ఆదేశాలతో తాను వచ్చినట్లు తెలిపారు. సంధ్య థియేటర్‌కు రావొద్దని పోలీసులు రాతపూర్వకంగా సూచించినప్పటికీ హీరో అల్లు అర్జున్ వచ్చారని మంత్రి కోమటిరెడ్డి ఆరోపించారు.

**కొద్దిగా మెరుగుపడ్డ శ్రీతేజ్ ఆరోగ్యం**

బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి కొద్దిగా మెరుగుపడినట్లు కిమ్స్ ఆస్పత్రి శనివారం విడుదల చేసిన హెల్త్ బులెటిన్‌లో తెలిపింది. వెంటిలేటర్ సాయం లేకుండానే అతను శ్వాస తీసుకోగలుగుతున్నాడని పేర్కొంది.

దొరికిన దొంగ అని.. ఆయన చెప్పినవన్నీ అబద్ధాలేనన్నారు. అసెంబ్లీలో మీడియా పాయింట్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కేసీఆర్ 11 విడుతల్లో ఆయన ప్రభుత్వం రూ.72వేలకోట్లు రైతుబంధు డబ్బులు నగదు బదిలీ పథకం భారతదేశంలో అతిపెద్ద పథకం. అది సక్సెస్‌ఫుల్‌గా అమలు చేశారో.. దాన్ని కూడా బద్నాం చేసే ప్రయత్నం ఈ ప్రభుత్వం చేస్తుంది. రూ.22వేలకోట్లు దుర్వినియోగం జరిగిందని చెబుతున్నరు. ముఖ్యమంత్రి మాట్లాడిన మాటలు వింటే.. మీడియా మిత్రులను కోరుతున్నా. దయచేయి ఆయనేం దేవుడు కాదు.. ఆయన చెప్పింది భగవద్గీత కాదు.. ఖురాన్ కాదు.. బైబిల్ కాదు' అన్నారు.

## ఓటుకు నోటు దొంగ చెప్పినవన్నీ అబద్ధాలే

**ఎన్ని అబద్ధాలైనా అవలోకగా చెప్పే సామర్థ్యం..**

'ఆయన పచ్చి దొంగ. ఓటుకునోటుకు దొంగ. ఆయన చెప్పినవన్నీ అబద్ధాలు. ఎందుకంటే సీఎం ఇవాళ ఎట్ల మాట్లాడిండు? రూ.22వేలకోట్లు రియల్ ఎస్టేట్ వాళ్లకు వెళ్లినయ్. క్రషర్స్‌కు పోయినయ్, రోడ్లల్లో ఉన్న భూములకు పోయినయ్ అంటున్నడు. ఆయన మాట్లాడితే మైక్ కట్‌కాదు. ఎన్ని అబద్ధాలైనా అవలోకగా చెప్పే సామర్థ్యం రేవంత్‌రెడ్డికి. 'కానీ, వాస్తవం ఏంటీ? నేను మంత్రిని అడిగిన. మంత్రి చెబుతున్నడు. రూ.22వేలకోట్లు సాగు చేయని వాటికి ఏవైతే ఉన్నయో.. అవి కూడా ఉన్నయ్ అంటున్నడు. రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు అర్థం కావాలి. ఒక పత్తిచేను ఉంటే.. సంవత్సరంలో ఎనిమిది నెలలు పంట ఉంటది. కంది చేను ఉంటే.. ఎనిమిది నెలలు ఉంటది. పత్తయినా, కందయినా ఎనిమిది నెలల పంట. వీళ్ల లెక్క ఉన్నదంటే.. మిగతా నాలుగు నెలలను రైతులు సహజంగా విడిచిపెడుతారు' అని కేటీఆర్ గుర్తు చేశారు.

**ప్రభుత్వం అబద్ధాలు చెబుతున్నది..**

'ఆ నాలుగు నెలలను లెక్కలోకి తీసుకొని.. అయినా రెండోవిడత రైతుబంధు ఇచ్చారు.. అవన్నీ దుర్వినియోగమయ్యాయని ప్రభుత్వం పచ్చి అబద్ధాలు చెబుతున్నది. కంది, పత్తిని పండించే రైతులకు రేపటి రోజున మీరు రెండో పంటకు రైతుబంధు ఇవ్వరా? పత్తి రైతులు 45లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నరు. వారికి రెండో పంటకు రైతుబంధు ఇచ్చే ఉద్దేశం లేనట్టుంది కాబట్టే.. రూ.22వేలకోట్లకు నూకి ఇష్టంవచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నరు. నేను ప్రభుత్వాన్ని.. మంత్రిని ఆ లిస్ట్ ఇవ్వాలని అడిగాను. క్రషర్స్.. రోడ్లల్ల పోయిన భూములు అంటున్నరు ఆ లిస్ట్ ఇవ్వాలని అడిగాను. శాసనసభలో పెడితే మాకు తెలుస్తుంది.. ప్రజలకు తెలుస్తుంది. ఎక్కడ ఏ సర్వే నెంబర్‌లో దుర్వినియోగం అయ్యిందో తేలిపోతుందని అడిగాం. కానీ, మంత్రి తెలివిగా చెప్తున్నారు. రెండోపంట పండించని వారి కూడా లిస్ట్ ఇందులోనే ఉంది.. ఇవన్నీ కలిపే రూ.22వేలకోట్లు అని చెబుతున్నడు. నేను మళ్లీ చెబుతున్న. పత్తిరైతులు, కంది రైతులు మోసపోకండి. ఆయన మాట్లాడిన రూ.22వేల కోట్లల్లో మీరు ఏదైతో రెండోపంట వేయలేదో దాని గురించే మాట్లాడుతున్నరు' అంటూ మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబానికి కేటీఆర్ కీలక విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడాతూ.. 'పదేళ్లు ఎట్లుండే తెలంగాణ వ్యవసాయం? మీ కండ్ల ముందుటున్నది. గత సంవత్సరంగా ఎంత క్షోభపెడుతున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. అందుకే స్థానిక సంస్థల్లో తప్పకుండా వీరికి బుద్ధి చెప్పేలా తీర్పునివ్వండి. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీయండి. రైతుభరోసా అన్నరు.. రూ.10వేలు కాదు.. రూ.15వేలు అన్నరు. ఏవి కొడకా? అని అడగంటి. ఎక్కడబాయే రుణమాఫీ అని అడగండి. ఎందుకు కటింగ్‌లు పెడుతున్నరు.. ఏమయ్యాయి నీ ఆరు గ్యారంటీలు అని నిలదీయండి. ఎక్కడికక్కడ కాంగ్రెస్ నాయకులను గల్లాపట్టి అడగండి. ఎందుకంటే అధికారం ఇచ్చింది మీరు. గల్లాపట్టి అడిగే అధికారం మీకున్నది' కేటీఆర్ అన్నారు.

**పిల్లి శాపాలకు ఉట్లు తెగవ్..**

'చివరికి ఈ దివాళాకోరు ముఖ్యమంత్రి.. చాలా అడ్డగోలు మాటలు మాట్లాడిండు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ గురించి. ఈ చిల్లర మాటలు ఎందుకు మాట్లాడుతుండో మాకు తెలుసు. ఆయనకు బర్దాష్ అయితలేదు. బీఆర్ఎస్ పార్టీ ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా తీసుకున్న కార్యక్రమాల వల్ల ఆయనకు నిద్రపడుతలేదు. మనుసునపడ్తలేదు. నాకు అయితే అనుమానం ఉంది. రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నా. ఎక్కడో దూరంలో లేదు. ఎర్రగడ్డ దగ్గరలోనే ఉంది. తీసుకుపోండ్రి.. ఇట్ల విడిపెట్టకుండ్రి. రేపో ఎల్లుండే ఎవరినైనా కరిచేటట్లు ఉన్నడు చూస్తుండే. తప్పకుండా తీసుకెళ్లి ఆసుపత్రిలో చూపించి కాపాడుకోండి. ఇంకా చిన్నవయసులోనే ఉన్నడు. కాబట్టి కాపాడుకొమ్మని చెబుతున్న.చివరగా నేను చెప్పే మాట ఒకటే. ఎన్ని అబద్ధాలు నువ్వు చెబుతున్నా ప్రజలెవరూ నమ్మడం లేదు. ఒకటి మాత్రం వాస్తవం. ఎన్ని ప్రయత్నాలు చేసినా.. ఎన్ని కేసులు పెట్టినా.. మమ్మల్ని ఎన్ని తిట్లు తిట్టినా.. శాపనర్థాలు పెట్టినా.. పిల్లి శాపాలకు ఉట్లు తెగయ్. ఎన్ని రకాలు తట్టినా.. ఎంత చిత్ర విచిత్రంగా తట్టిన పరాక్ పడదు. నువ్వు ఇచ్చిన 420 హామీలు ఏవైతే ఉన్నయో.. ఆరు గ్యారంటీలు, డిక్లరేషన్లపై వదిలిపెట్టం. నిన్ను, నీ కాంగ్రెస్ పార్టీని నీడలా వెంటాడుతాం.. ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటాం.

# రష్యాలో 9/11 తరహా దాడి!

ఇప్పుడు అలాంటి దాడి వీడియో ఒకటి వైరల్‌గా మారింది. తమ భూభాగాల దురాక్రమణకు దిగిన రష్యాతో పోరాడుతున్న ఉక్రెయిన్ ప్రతికార దాడులతో ప్రతిఘటిస్తున్న విషయం విదితమే. ఇందులోభాగంగా శనివారం రష్యాలోని టటారస్థాన్ పరిధిలోని కజాన్ నగరంలో జనావాస ప్రాంతాల్లో ఉక్రెయిన్ డ్రోన్లతో దాడులకు తెగబడింది.అందులో చూడ్డానికి అచ్చం చిన్నపాటి విమానంలా ఉన్న ఒక డ్రోన్ బహుళ అంతస్తుల బిల్డింగ్‌లో చివరి అంతస్తును ఢీకొనడం ఒక్కసారిగా మంటలు చెలరేగడం ఆ వీడియోలోఉంది. ఆరు డ్రోన్లు జనావాసాలపై, రెండు పారిశ్రామికవాడలపై పడ్డాయని టటారస్తాన్ గవర్నర్ రుస్తమ్ మిన్నీకన్నోవ్ ప్రకటించారు. అయితే ఈ దాడిలో ఎలాంటి పౌర ప్రాణనష్టం జరగలేదని రష్యా చెబుతోంది. అయితే దాడుల నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తగా కజాన్ విమానాశ్రయాన్ని మూసేశారు.ఈ ఎయిర్‌పోర్ట్ నుంచి విమానాల రాకపోకలను నిలిపేశారు. ఆదివారం సైతం కజాన్ నగర ప్రజలు ఒకే చోట గుమికూడి ఉండొద్దని, జనసమ్మర్థ ప్రాంతాలకు వెళ్లొద్దని గవర్నర్ రుస్తమ్ జాగ్రత్తలు చెప్పారు. గత 24 గంటల్లో ఉక్రెయిన్‌పైకి రష్యా 113 డ్రోన్ల దాడులు చేసింది. అయితే వీటిల్లో 57 డ్రోన్లను నేలమట్టంచేశామని ఉక్రెయిన్ తెలిపింది. 56 డ్రోన్లను నిర్వీర్యం చేశామని తెలిపింది.

# చమురు, గ్యాస్ మా దగ్గరే కొనాలి

ఆయన ఈసారి యూరోపియన్ యూనియన్‌పై విరుచుకుపడ్డారు. అమెరికా-యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య లోటును తగ్గించకపోతే, పన్నుల కొరడా ఝుళిపిస్తానని శనివారం హెచ్చరించారు.చమురు, సహజ వాయువు అత్యధికంగా అమెరికా వద్ద కొనాలని చెప్పారు. ఈ విషయాన్ని తాను యూరోపియన్ యూనియన్‌కు తెలియజేశానని ట్రంప్ తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్ ద్వారా వెల్లడించారు. 2016-2020 మధ్య కాలంలో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా ట్రంప్ ఇదే వైఖరిని అవలంబించారు. యూరోప్ చాలా కాలం నుంచి అమెరికా వీపుపై గుర్రపు స్వారీ చేస్తున్నదన్నారు. అలా జరగడానికి అవకాశం ఇచ్చినది అమెరికాయేనని చెప్పారు.

# బంధం బలోపేతం

కువైట్ రాజు షేక్ మెషల్ అల్‌అహ్మద్ అల్ జబేర్ అల్ సబా ఆహ్వానం మేరకు ఆయన కువైట్‌లో అడుగుపెట్టారు. భారతదేశ ప్రధానమంత్రి కువైట్‌లో పర్యటిస్తుండడం గత 43 ఏళ్లలో ఇదే మొదటిసారి కావడం విశేషం. రాజధాని కువైట్ సిటీలోని ఎయిర్‌పోర్టులో నరేంద్ర మోదీకి కువై ట్ ఉప ప్రధానమంత్రి షేక్ ఫహద్ యూసుఫ్ సౌద్ అల్%-%సబాతోపాటు పలువురు మంత్రు లు, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికా రు. రెండు రోజుల పర్యటనలో మోదీ కువైట్ పాలకులతో భేటీ కానున్నారు.వివిధ కీలక రంగాల్లో భారత్%-%కువైట్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యంగా చర్చలు జరుపనున్నారు. అలాగే పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకొనే అవకాశం ఉంది. కువైట్‌కు చేరుకున్న తర్వాత మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. తన పర్యటన రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలోపేతం కావడానికి దో హదపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. వేర్వేరు రంగాల్లో భారత్, కువైట్ పరస్పరం స హకరించుకుంటూ కలిసికట్టుగా ముందడుగు వేయాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. కువైట్ నాయకులను కలుసుకోవడం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని వెల్లడించారు. మో దీ ఆదివారం ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొంటారు. ఇదిలా ఉండగా, 1981లో అప్పటి భారత ప్రధా ని ఇందిరా గాంధీ కువైట్‌లో పర్యటించారు. ఆ తర్వాత కువైట్‌లో అడుగుపెట్టిన మొదటి ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డుకెక్కారు. ప్రపంచ నైపుణ్య రాజధానిగా ఎదిగే సత్తా భారత్‌కు ఉందని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. ఆయన శనివారం కువైట్ సిటీలో 'హలా మోదీ' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కువైట్‌లో నివసిస్తున్న భారతీయులు హాజరయ్యారు. వారిని ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ప్రపంచ ప్రగతిలో మన భారతీయులు గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ప్రతిఏటా వందలాది మంది భారతీయులు కువైట్‌కు వస్తున్నారని, ఇక్కడ భారతీయతను చాటిచెబుతున్నారని పేర్కొన్నారు.

## 25 నుంచి వాజ్‌పేయి శతజయంతి కార్యక్రమాలు నిర్వహించండి

శత జయంతి ఉత్సవాలను ఏడాది పాటు కొనసాగించాలని చెప్పారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ప్రధాన కార్యదర్శులు, సీనియర్ నాయకులతో సమావేశమైన కిషన్‌రెడ్డి మాట్లాడుతూ, వాజ్‌పేయి జయంతి సందర్భంగా 25న పోలింగ్ బూత్‌స్థాయిలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించాలని, మండల స్థాయిలో రక్తదాన శిబిరాలు, జిల్లా కేంద్రాల్లో వాజ్‌పేయి జీవిత చరిత్రకు సంబంధించి ఫోటో చిత్ర ప్రదర్శన నిర్వహించాలని చెప్పారు. హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహం నుంచి రాష్ట్ర పార్టీ కార్యాలయం వరకు వంద పార్టీ జెండాలతో ర్యాలీ ఉంటుందని తెలిపారు. అనంతరం రాష్ట్రపార్టీ కార్యాలయంలో ప్రముఖులతో సమావేశం, రక్తదాన శిబిరం ఉంటుందని వివరించారు. సంస్థాగత ఎన్నికల ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ఈ నెల 30 లోపు పోలింగ్ బూత్, మండల స్థాయి కమిటీల నియామకాలను పూర్తి చేయాలని కిషన్‌రెడ్డి పార్టీ నేతలకు సూచించారు.తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న గురుకులాలు, హాస్టళ్లు విద్యాకేంద్రాలు కావని, అవి మరణకూపాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ పాలనలో 62, కాంగ్రెస్ ఏడాది పాలనలో 26 మంది విద్యార్థులు చనిపోయారని ఆరోపించారు. ఈ మేరకు శనివారం ఎక్స్‌లో పోస్టు చేశారు. గురుకులాలలో పెరుగుతున్న మరణాలు, ఆత్మహత్యలు, ఫుడ్ పాయిజనింగ్ కేసులు, మౌలిక సదుపాయాలు సరిగా లేకపోవడం వల్ల వెనుకబడిన వర్గాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. గురుకులాలలోని పరిస్థితులు కాంగ్రెస్ హయాంలో మరింత దిగజారాయని, ఈ నిర్లక్ష్యానికి గత, ప్రస్తుత పాలకులు బాధ్యత వహించాలన్నారు.

## అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం.. దేశప్రజలకు రక్షణ కవచం

ఈ రాజ్యాంగాన్ని బీజేపీ ఎత్తివేయాలని చూస్తోంది. అందుకే రాహుల్‌గాంధీ పోరాడుతున్నారు" అంటూ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి స్పష్టం చేశారు. పార్లమెంటులో స్పీకర్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌ను కేంద్ర హోంమంత్రి అమిత్‌షా కించపరిచారని, ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఎస్సీ, ఎస్టీలతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి జగ్గారెడ్డి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమిత్‌షా మాటలను ప్రధాని మోదీ సమర్థించడం గర్హనీయమని, బాబా సాహెబ్ అంబేద్కర్‌ను మరింత అవమానపరిచారని మండిపడ్డారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కించపరిచిన మోదీ, అమిత్‌షాలు క్షమాపణలు చెప్పేదాకా రాహుల్ గాంధీ నేతృత్వంలో తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. తొలి ప్రధాని నెహ్రూ క్యాబినెట్లో ఉన్న అంబేద్కర్‌ను అవమానించినందుకే నెహ్రూ మునిమనవడిగా రాహుల్‌గాంధీ ప్రశ్నిస్తున్నారన్నారు. హిందూ, ముస్లిం, సమస్త కులాలు, జాతుల సమైక్యతను సాధించడమే రాహుల్ ఆకాంక్ష అని పేర్కొన్నారు. జాతీయ కాంగ్రెస్ అధ్యక్షు డిగా ఒక దళితుడైన ఖర్గేను నియమించిన చరిత్ర సోనియా, రాహుల్ గాంధీలదని కొనియా డారు. కానీ దళితుడిని బీజేపీ అధ్యక్షుడిగా నియమించడానికి మోదీ, అమిత్‌షాలకు దమ్ముందా అంటూ జగ్గారెడ్డి ప్రశ్నించారు.

# క్షయ నిర్మూలనకు ప్రత్యేక కార్యక్రమం

తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. రాష్ట్రంలో క్షయ నిర్మూలనకు కేంద్ర ఆరోగ్యశాఖ సూచించిన అన్ని రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. 'టీబీ ముక్త్ భారత్ అభియాన్'పై కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి దామోదర రాజ నర్సింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఈ నెల 7వ తేదీన 9 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ 9 జిల్లాల్లో క్షయ సోకే అవకాశం ఉన్న ప్రజలను గుర్తించి పరీక్షలు చేసేందుకు 26 సంచార పరీక్ష వాహనాలను ఏర్పాటు చేశామన్నారు. అన్ని వాహనాల్లోనూ డిజిటల్ ఎక్స్‌రేమిషన్లు, సీబీ నాట్ మిషన్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. వంద రోజుల కార్యక్రమానికి సరిపడా టెస్టింగ్ రీ ఏజెంట్లు, మందులు అందుబాటులో ఉంచామని చెప్పారు. 9 జిల్లాల్లో కలిపి ఇప్పటి వరకూ 7,219 మందికి పరీక్షలు చేశామన్నారు.అందులో 181 మందికి క్షయ ఉందని(టీబీ పాజిటివ్) తేలినట్లు కేంద్ర మంత్రికి దామోదర వివరించారు. ప్రజలకు అవగాహన కల్పించడం, ముందస్తు పరీక్షల ద్వారానే క్షయ నిర్మూలన సాధ్యమవుతుందని మంత్రి దామోదర అభిప్రాయపడ్డారు.

## రాష్ట్రంలో ఇప్పటికీ కుల వివక్ష కొనసాగుతోంది

బీఆర్ఎస్ ఎంఎల్‌సీ కల్వకుంట్ల కవిత శాసన మండలి దృష్టికి తీసుకుని వచ్చారు. విధాన మండలి ప్రారంభం కాగానే స్పెషల్మెన్షన్ అంశాన్ని శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి అనుమతించగా.. ఎమ్మెల్సీ కవిత ఈ అంశాన్ని సభ ముందు ఉంచారు. కుల వివక్షత, అంటరానితనం ఇంకా కొనసాగడం సరికాదన్నారు. కుల వివక్షత నిర్మూలన కోసం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి నెల చివరి ఆదివారం సివిలైట్స్ డే గా పాటించి అస్పృశ్యత నివారణకు చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. కాగా- ఇప్పుడు పరిస్థితులు మళ్లీ మారుతున్నాయని, గ్రామాల్లో దళితులు హోటళ్లకు వెళితే ఎవరి గ్లాస్ నన్ను వారే కడుక్కోవాలంటూ రెండు గ్లాస్ల పద్ధతి అమలు చేస్తున్నారని, ఇది మన తెలంగాణ రాష్ట్రంలోనే ఎక్కువగా కొనసాగడం అన్యాయం అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇవన్నీ నివారించాలనే ఉద్దేశంతో అప్పట్లో ప్రభుత్వ వరంగా సివిల్స్ డేను పెట్టుకుని ప్రతి నెల చివరి ఆదివారం అమలు చేశామని, ఎంఆర్, తహసీల్దార్ సాంఘీక సంక్షేమ శాఖ అధికారి, పోలీస్ఎస్ఐ, వీళ్లంతా గ్రామాల్లోకి వెళ్లి ప్రజలను చైతన్య పరిచారని అన్నారుప్రస్తుతం కాంగ్రెస్?ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సివిల్?రైట్స్?డే జరపకపోవడం వల్ల రెండు గ్లాసుల పద్ధతి మళ్లీ పునరావృతం అవుతుందని కల్వకుంట్ల కవిత మండలి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే రూరల్ క్రైమ్?రేటు కూడా ఇటీవల కాలంగా పెరుగుతోందన్నారు. కుల వివక్షత విషయంలో అవకాశం ఉంటే మండల స్థాయిలో రాజకీయ ప్రజా ప్రతినిధులను కూడా అందులో చేర్పించి కుల వివక్ష తగ్గేలా చూడాలని కల్వకుంట్ల కవిత అన్నారు. అనంతరం తీన్మార్?మల్లన్న మాట్లాడుతూ కిమ్స్ ఆసుపత్రిలో 60 నుంచి 70 శాతం వరకు మందిని ఇటీవల ఆంధ్ర ప్రాంతం నుండి వచ్చిన వారినే నియమించుకోవడం వల్ల తెలంగాణకు చెందిన పారామెడికల్?చదివిన యువత ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్నరని తెలంగాణ బిడ్డలను నియమించుకున్న తర్వాతే సరిపోక పోతే ఆంధ్ర వారిని నియమించుకోవాలని సభ దృష్టికి తీసుకువచ్చారు.

## కలియుగ రామదాసు అని పిలవబడే

## శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ నిర్మాణ కర్త ఇంక లేరు



దక్కిలి, మండలం రిపోర్టర్ – విసి సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా దక్కిలి మండలం డి వడ్డీపల్లి గ్రామం నికి చెందిన సూర్య ప్రకాష్ రావు వయసు 65 కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ. ఆదివారం.తుది శ్వాస విడిచారు.సొంత గ్రామం డీ వడ్డిపల్లి. 35 ఏళ్ల క్రితమే దక్కిలి లో స్థిరపడ్డారు తిరుపతి సూర్యప్రకాష్ రావు చిన్న వయసులోనే తన తండ్రి పెద్ద నరసయ్యను కొల్పోయాడు. అయితే, తన తల్లి యానాదమ్మ.కు ముద్దులు కొడుకుగా పెరిగాడు. అప్పుడు తన తల్లి చిన్ననాడు చెప్పిన మాటలే ఈ రోజు రెండు కోట్ల 80 లక్షలు. గుడి నిర్మాణానికి కారణమయ్యాయి. నీవు వెంకటేశ్వర స్వామి ప్రసాదం అని, నీకు తల మీద నామం ఉందని, నీవు ఎప్పటికైనా వెంకటేశ్వర స్వామి గుడి నిర్మించాలని అతని తల్లి ఉగ్గుపాలతోనూ.. గోరుముద్దలతోనూ ఈ విషయాన్ని సూర్య ప్రకాష్ రావుకు చెప్పేది. ఆ మాటలే అతన్ని ఆధ్యాత్మికం వైపు మళ్ళించాయి తన తల్లి కోరిన కోరికను నెరవేర్చాలన్న సంకల్పంతో సూర్య ప్రకాష్ రావు వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణం కోసం తనకు చేతనైనంత డబ్బు దాచి పెట్టే వాడు. తరువాత రోజులలో విశాఖపట్నం, చెన్నై ప్రాంతాలలో కాంట్రాక్టర్‌గా పనిచేసి ఇంకొంత డబ్బు కూడబెట్టి దక్కిలి మండల కేంద్రంలోని సంగనపల్లి పెద్దేరు ఆనుకొని రెండు ఎకరాలలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణం చేపట్టాడు.గుడి నిర్మాణం కోసం మొదట్లో టీటీడీని ఆశ్రయించి తన రెండు ఎకరాల స్థలాన్ని విరాళంగా ఇస్తాము.. దాంట్లో మీరు గుడి కట్టండి అని టీటీడీ వారిని అభ్యర్థించగా వారు వెనుకడుగు వేయడంతో, తానే ఈ మహా యజ్ఞానికి కంకణం కట్టుకుని అలుపు ఎరగకుండా సొంత నిధులు ఖర్చు చేయటమే కాక దాతలు నుండి కొంత సహాయం తీసుకుని తన లక్ష్యాన్ని పూర్తి చేసిన మహనీయుడుగా గొప్ప భక్తుడిగా ఈ ప్రాంతంలో ముద్రపడ్డారు సూర్య ప్రకాష్ రావు గుడి నిర్మాణ పూర్తి స్థాయిలో నిర్మించారు. అయితే. తనకున్న నాలుగు ఎకరాల్లో. రెండు ఎకరాలు అమ్మేసి. రెండు కోట్లు ఖర్చుపెట్టి అది సరిపోక మరో 80 లక్షలు అప్పుచేసి గుడి నిర్మాణం పూర్తి చేశారు. ఆయనకు ఇద్దరు భార్యలు ఇద్దరు కుమారులు ఉన్నారు తను నిర్మించిన దేవాలయం భక్తులు దర్శించి పూజలు చేయడమే కాక ఈ ప్రాంత ప్రజలు వివిధ శుభకార్యాలకు వేదికగా ఉంది అంతేకాకుండా తన స్వగ్రామంలో డి వడ్డిపల్లి గ్రామంలో 18 సంవత్సరాలు క్రితం ఆ గ్రామంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కు 5 లక్షలు రూపాయలు వరకు విరాళం ఇచ్చారని ఆ గ్రామ ప్రజలు చెబుతున్నారు

## ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల కోలాహలం

## - రెంటచింతలలో అధ్యక్ష అభ్యర్థి యేల్చూరి ఎన్నికల ప్రచారం



రెంటచింతల,మండల రిపోర్టర్– శ్రీనివాసరావు ( శుభోదయం న్యూస్) : సుదీర్ఘ చరిత్ర ఉన్న ఇండియా చాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసిసి)కు ఎన్నికలు ఈనెల 28న నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్న క్రమంలో బరిలో ఉన్న అభ్యర్థులు గెలుపు కోసం ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రచారపర్వం చేపట్టారు. అధ్యక్ష స్థానం కోసం యేల్చూరి వెంకటేశ్వర్లు, రంగా బాలకృష్ణ పోటీ పడుతున్నారు. ఎన్నికల్లో తలపడుతున్న వారిరువురూ ఉమ్మడి గుంటూరు జిల్లా ఓటర్లతో ఫోన్ ద్వారా సంప్రదింపులు జరుపుతూ మరోపక్క జిల్లాలో దగ్గరగా ఉన్న వారి వద్దకు నేరుగా వెళ్లి తమ అభ్యర్థిత్వానికి మద్దతుగా ఓటేయాలని విజ్ఞప్తులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అధ్యక్ష పదవికి బరిలో ఉన్న యేల్చూరి వెంకటేశ్వర్లు ఆదివారం రెంటచింతలకు వచ్చి వస్త్రవ్యాపారి, మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు ఏచూరి వెంకట సైదయ్యను సంప్రదించి తన అభ్యర్థిత్వానికి మద్దతుగా ఓటేయాలని కోరారు. అభ్యర్థి రాకను స్వాగతిస్తూ స్థానిక వ్యాపారులు ఏచూరి వెంకయ్య, ఆకుల నరసింహారావు శాలువాతో సత్కరించారు. వ్యాపారులకు మేలు చేయాలనే సంకల్పంతో ఇండియా ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రధాన కార్యాలయం 1941లో గుంటూరు జిన్నా టవర్ సెంటర్లో ఏర్పాటయింది. తొలినాళ్ళలో 900 మంది వ్యాపారులకు సభ్యత్వం ఉండగా కాలక్రమేణా ఆ సంఖ్య సుమారు 3,200కు చేరింది. గతంలో 12 ఏళ్లకు పైగా మద్ది సుదర్శన్ అధ్యక్షునిగా పనిచేయగా, ఆ తర్వాత 34 ఏళ్ల పాటు సుదీర్ఘంగా ఆతుకూరి ఆంజనేయులు అధ్యక్షునిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. వ్యాపార వర్గాలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారంలో చూపిన చొరవ, విపత్కర పరిస్థితుల్లో చాంబర్ నుంచి సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఆంజనేయులు ఈసారి కొత్తవారికి అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ప్రస్తుత ఎన్నికలకు దూరంగా ఉన్నారు. 28న చాంబర్ ప్రధాన కార్యాలయంలో ఉదయం 8.30 గంటలకు ఓట్ల నమోదు ప్రక్రియ మొదలై, సాయంత్రం 5 గంటలకు మగియనుంది. ఆ సాయంత్రం ఓట్లు లెక్కించి అధ్యక్షుడు ఎన్నిక ప్రకటించనున్నారు.

## సిద్ధవటంలో పర్యాటక శాఖ మంత్రికి

## ఘన స్వాగతం పలికిన జనసేన పార్టీ నాయకులు అతికారి క్రిష్ణ




సిద్ధవటం, మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): ఆదివారం సిద్ధవటంలోని మట్లి రాజుల పురాతన కోటను సందర్శించడానికి విచ్చేసిన పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు సిద్దవటంలో అతికారి క్రిష్ణ గారు భారీ గజమాల వేసి బాణసంచా పేల్చుతూ తప్పెట్లతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సిద్ధవటం మట్టి రాజుల కోటను సందర్శించి కోట చరిత్రను అడిగి తెలుసుకున్నారు. కోటలోని మొదటి మండపం కోనేరి డంక నగర్ కామాక్షి గుడి, గతంలో దొంగ దుండగులు తవ్విన శివలింగం, బిస్మిల్లా షా వరి దర్గాలో దర్శనం చేసు కొన్న అనంతరం అతికారి క్రిష్ణ గారి స్వగృహనికి విచ్చేసి పలువురి నాయకులు, ప్రజల నుండి సిద్ధవటం ఫారెస్ట్ చెక్ పోస్ట్, ఒంటిమిట్ట కోదండ రామాలయ అభివృద్ధి, మరియు కొన్ని సమస్యల మీద



వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా పతినిధులు, అన్ని మండలాల ప్రజలు క్రిష్ణ అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతికారి క్రిష్ణ మాట్లాడుతూ మంత్రి గారి దృష్టికి నియ్జెజక వర్గంలోని వెనుకబడిన పలు పర్యాటక కేంద్రాలను అభివృద్ధి చేయాలని కోరినట్లు తెలిపారు. మంత్రి పర్యటనను విజయవంతం చేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## రాష్ట్రమంత్రిని సత్కరించిన కుప్పాల



సిద్ధవటం, మండలం విలేఖరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, నేటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, తిరుపతి ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు కాపు. కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బరాయుడు,ఆదివారం కడపలో పర్యటించారు.ఈ సందర్భంగా ఏపీ పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఏపీ పంచాయతీ రాజ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పర్యాటక రంగానికి పెద్దపేట వేస్తున్నారని అందులో భాగంగా సిద్ధవటం కోట అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపించడం శుభపరిణామం అని గత ప్రభుత్వంలో పర్యాటక రంగంపై ఎటువంటి అభివృద్ధి లేదన్నారు.


## గ్రంథాలయంలో "చదవడం నాకిష్టం" కార్యక్రమం!



టంగుటూరు మండల రిపోర్టర్ :– వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :– స్థానిక గ్రంథాలయంలో 'చదవడం నాకిష్టం' కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో హైస్కూలు కాలేజీ విద్యార్థులు మరియు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకులు గుమ్మడి వర్ధన్ రాజు మాట్లాడుతూ అందరూ గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నారు. అదే విధంగా సభ్యత నమోదు పుస్తకాలను ఇంటి వద్ద చదువుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తిగల ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. గ్రంథాలయ సభ్యత్వ రుసుము పిల్లలకు 50/– రూపాయలు పెద్దలకు100/– రూపాయలుగా ఉందని ఒక ప్రశ్నకు సమాధానంగా వర్ధన్ రాజు తెలిపారు.

## మండల కన్వీనర్ గా సత్తిరెడ్డీని నియమించాలి

## పుల్లలచెరువు వైసిపి నాయకులు, కార్యకర్తలు డిమాండ్.





ఎర్రగొండపాలెం, నియోజకవర్గ ఇన్చార్జి కాకర్ల కోటయ్య (శుభోదయంన్యూస్): ఎర్రగొండపాలెం నియోజక వర్గం పుల్లలచెరువు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా చాపల మడుగు గ్రామ సర్పంచి తమ్మినేని సత్తిరెడ్డిని నియమించాలని పుల్లలచెరువు మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. వైసీపీ పార్టీ అధిష్టానం ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ స్థానిక శాసనసభ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున కష్టపడి పని చేసిన వ్యక్తి సత్తిరెడ్డి అని పార్టీ విజయం కోసం వెనకడుగు వేయకుండా తనదైన శైలిలో అతనికి ఉన్న రాజకీయ పలుకుబడితో అన్ని వర్గాల ప్రజల్లో సన్నిహిత నంబంధాలతో ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ విజయాన్ని నల్లేరు పై నడకలాగ పుల్లల చెరువు మండలంలో ముఖ్య పాత్ర పోషించాడు.పార్టీ కోసం, పార్టీ బలోపేతం కోసం అభ్యర్థి విజయం కోసం కష్టపడి నీతి నిజాయితీగా కష్ట పడ్డ వ్యక్తీ.పార్టీ ఆవిర్భావం నుంచి ఒక కార్యకర్తగా, నాయకూడగా పార్టీ కోసం కష్టపడి పనిచేసాడు. పార్టీకి విధేయుడుగా ఉంటూ చిన్న పెద్ద తేడాలేకుండా అందరిని కలుపుకు పోతాడన్న పేరు ఉంది.మండలంలో వైసీపీ పార్టీని గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు బలోపేతం చేయగల సామర్థ్యం కలిగిన వ్యక్తి సత్తిరెడ్డి.పార్టీ కార్యకర్తలతో, నాయకులతో సన్నిహిత సంబంధాలు ఏర్పాటు చేసుకొని పార్టీ అభ్యర్థి విజయం కోసం కష్టపడి పనిచేసే వారిలో సత్తిరెడ్డీ ఒకరని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదని ప్రజలు చెప్పుకుంటున్నారు. పుల్లల చెరువు మండలం చాపల మడుగు గ్రామ పంచాయతీ చెన్నంపల్లి గ్రామ నివాసి రెడ్డి సామాజక వర్గంలో ప్రముఖుడు రాజకీయ కుటుంబంలో గల వ్యక్తి తన తండ్రి గారు అయినా తమ్మినేని వేగి వీరారెడ్డి గతంలో పుల్లలచెరువు మండల సొసైటీ అధ్యక్షునిగా, పనిచేసిన కుటుంబంలో గల వ్యక్తి సత్తిరెడ్డి. యువకుడు,ఉత్సాహంతుడు,అన్ని వర్గాల ప్రజలతో సన్నిహిత సంబంధాలు అధికంగానే ఉన్నాయి. పార్టీ కోసం తన సొంత డబ్బులు ఖర్చు చేసి కార్యకర్తలను ఉత్సాహ పరుస్తూ పార్టీకి వెన్ను దన్నుగా ఉంటూ పార్టీని ముందుకు తీసుకుపోగాల నాయకుడు సత్తిరెడ్డి.సత్తిరెడీ ప్రస్తుతం చాపల మడుగు సర్పంచ్ గా కొనసాగుతూ ప్రజల మన్ననలు పొందుతున్నాడు.మండల కన్వీనర్ పదవి ఇలాంటి యువకుడుకి ఇవ్వాలని మండల ప్రజలు కోరుతున్నారు.కాక ఇంకెవరికీ ఇచ్చినా వైసీపీ పార్టీ పెద్దలు,పెద్ద పొరపాటు చేసినట్లేనని మండల ప్రజలు భావిస్తున్నారు. సత్తిరెడ్డికి మద్దతుగా మండల నాయకులు,కార్యకర్తలు అండగా నిలుస్తున్నారు. సౌమ్యుడు మృదుస్వభావి స్నేహశీలి అన్నీ వర్గాల ప్రజలతో సన్నిహిత సంబంధాలున్నాయి. వైసీపీ నాయకులతో, కార్యకర్తలతోను సత్సంబంధాలు ఉన్నాయి. అభిమానులు ఆశీస్సులు, ప్రజాబలం సత్తిరెడ్డికి పుష్కలంగా ఉంది. మండల కన్వీనర్ పదవి సత్తిరెడ్డికి ఇవ్వాలని కార్యకర్తల నుండి డిమాండ్ గట్టిగానే వినబడుతున్నాయి.పార్టీ కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉంటూ కులం,మతం ఎలాంటి రాజకీయ భేదం చూడపకుండా ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ అందరిని కలుపుకు పోతాడన్నా పేరుంది.తన శక్తి మేరకు వీలైనంతవరకు పార్టీకి, కార్యకర్తలకు ఆర్థిక ఇబ్బందులు వచ్చిన ముందంజలో ఉంటాడు.కష్టాల్లో కార్యకర్తలకు ఉన్నారని తెలిసిన వెంటనే వారీ అవసరాలు తీర్చడానికి ముందుంటాడు.మండలంలో వర్గ భేదం లేకుండా కార్యకర్తలకు వెన్నుదన్నుగా నిలుస్తూ ప్రజాసేవే నా ధ్యేయం, మానవసేవయే మాధవసేవ అన్నస్ఫూర్తితో ముందుకెళ్తుంటాడు.పుల్లల చెరువు మండలంలో వైసీపీ పార్టీ బలోపేతం కావాలంటే సత్తిరెడ్డికి మండల కన్వీనర్ పదవి ఇస్తేనే రాబోయే స్థానిక ఎన్నికలలో వైసీపీ విజయం సాధిస్తుందని కార్యకర్తలు, ప్రజలు చెప్పుకుంటున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ముక్కుఉగ్రనరసింహారెడ్డి



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): ఆరోగ్య సమస్యలతో వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నవారికి సీఎంర్ఫ్ ఆసరాగా నిలుస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు.అమరావతి గ్రౌండ్స్ టీడీపీ కార్యాలయంలో ఆదివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కనిగిరి నియోజకవర్గ పరిశీలకులు గంగోడు నాగేశ్వరరావుతో కలసి లబ్ధిదారులకు పంపిణీ




చేశారు.వివిధ అనారోగ్య సమస్యల కారణంగా చికిత్స చేయించుకుని ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న 9 మందికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు అయ్యేవిధంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని లబ్ధిదారులకు 19, 68,731/– చెక్కులు అందించారు.సీఎంర్ఫ్ చెక్కులు అందజేసి కుటుంబానికి ఆసరాగా నిలిచినందుకు సీఎం చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి కి లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాలికలకు దుస్తులు పంపిణీ చేసిన సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో నూనె ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న లాయల్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ సంస్థలో బాలికలకు



దుస్తులు పంపిణీ చేసిన పామూరు సబ్ ఇన్స్పెక్టర్ టి కిషోర్ బాబు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య దశ నుంచి క్రమశిక్షణతో, ఉపాధ్యాయుల సూచనలు సూచనలతో భవిష్యత్తుకి బంగారు బాటలు వేసుకోవాలని బాలికలకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా బాలికలకు రక్షణ, మంచి పోషణ కల్పిస్తున్న సంస్థ నిర్వాహకులు నూనె ప్రసాద్ దంపతులను ఆయన అభినందించారు.

## మున్సిపల్ పరిధిలో ఫ్లెక్సీలు ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలి

## మున్సిపల్ కమిషనర్ కే. డానియల్ జో సెఫ్



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరి పురపాలక సంఘం పరిధిలో ఫ్లెక్సీలు ఏర్పాటుకు అనుమతి తీసుకోవాలని లేని యెడల వాటిని తొలగిస్తామని మునిసిపల్ కమీషనర్ కె.డానియల్ జోసెఫ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పురపాలక సంఘం వారి అనుమతులు లేకుండా పట్టణంలో కట్టిన ఫ్లెక్సీలు తొలగించి శాఖాపరమైన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఎవరైనా ఫ్లెక్సీలు కట్టాలని అనుకునేవారు పురపాలక సంఘం పరిధిలోని పట్టణ విభాగం అధికారులను సంప్రదించి తగు రుసుమును చెల్లించి, నిర్ణీత గడువులో తొలగించాలని కోరారు. 2024–25 సంవత్సరానికి సంబంధించి రెండవ అర్ధ సంవత్సరం ఇంటిపన్ను, కుళాయి పన్నులు గృహ యజమానులు డిసెంబర్ 31 వ తేదీ లోపు చెల్లించి వడ్డీ రాయితీ పొందాలన్నారు. గృహ యజమానులు సకాలంలో ఇంటి, నీటి పన్నులు చెల్లించి మునిసిపల్ అభివృద్ధికి తోడ్పాడాలని కమీషనర్ కోరారు.

## తెలుగుదేశం పార్టీ

## రాష్ట్ర అధ్యక్షులు దృష్టికి మీసేవ సమస్యలపై వినతి



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్) : విజయవాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గౌరవనీయులైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అయినటువంటి పల్లా శ్రీనివాస్ గారికి మన రాష్ట్ర గ్రామీణ మీ సేవ సమస్యల పైన వినతి పత్రం అందించామని రాష్ట్ర మీసేవ నిర్వాహకులు తెలిపారు అనంతరం తెలుగుదేశం అధ్యక్షులు శ్రీనివాసులు వినతిపత్రాన్ని పూర్తిగా చదవడం జరిగింది అలాగే నేను ఒక వారం రోజులలో మీసేవ నిర్వాహకులు అందర్నీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వద్దకు తీసుకెళ్లి మీ సమస్యల గురించి మీ ఎదుట మాట్లాడిస్తాన నీ హామీ ఇవ్వడం జరిగింది. ఆయన ఈ రిప్రెజెంటేషన్ పూర్తిగా చదివి నేను ఒక వారం రోజుల్లో గాని మిమ్మల్ని లోకేష్ దగ్గరికి తీసుకువెళ్లి మీ మీ ఎదుటే మాట్లాడిస్తానని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీసేవ నిర్వాహకులు యూనియన్పాల్గొన్నారు.

## పూరీ జగన్నాథ్ ఆలయాన్ని సందర్శించిన కనిగిరి జెడ్పిటిసి కస్తూరి రెడ్డి



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): ఒరిస్సా రాష్ట్రంలోని పూరీజగన్నాథ్ ఆలయాన్ని కనిగిరి జడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి సందర్శించారు. ధనుర్మాసం సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు సంగటి మహేంద్ర రెడ్డి, మండల వాలంటరీ వింగ్ ప్రెసిడెంట్ మడతల వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి నారాయణ, కృష్ణ, గణేష్, డేరా పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన కాట్వ దశాబ్ది ఉత్సవాలు

## ఆకుపాటిని ఘనంగా సన్మానించిన కాట్వా సభ్యులు



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్): ఆంధ్రప్రదేశ్ కాట్వా ప్రకాశం జిల్లా దశాబ్ది ఉత్సవాలు ఒంగోలులో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన కనిగిరి నియోజకవర్గ ఎమినెంట్ ఆకుపాటి వెంకటేష్ కాట్వా (కాపు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్) గురించి పలు సూచనలు, సలహాలు సూచించడం జరిగింది. అనంతరం ఆకుపాటి వెంకటేష్ ను కాట్వా సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలు ఉపాధ్యాయులు, కాట్వా సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు పాకల విద్యార్థినిలు



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల కబడ్డీ పోటీలకు పాకల విద్యార్థినిలు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.వివిఎస్ ప్రసాద్ తెలిపారు. ప్రకాశం జిల్లా కబడ్డీ జూనియర్ బాలికల ఎంపికలు పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20/12/24 వ తేదీన జరిగినాయి. ఈ సెలక్షన్స్ ప్రక్రియలో సత్తా చాటిన పాకల విద్యార్థినిలు 1) కె.సిపోరా 2)వి.ధన లక్ష్మి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పిల్లి.హజరత్తయ్య తెలిపారు. వీరు ఈనెల 22నుంచి 25 వ తేదీ వరకు తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం లో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గోనున్నారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కుర్రా. భాస్కర రావు , కార్యదర్శి వై.పూర్ణ పూర్ణచంద్రరావు వ్యాయామ ఉపాధ్యాయులు పి.హజరత్తయ్య ధన్యవాదాలు తెలిపారు. ఎంపికైన విద్యార్థినిలను ఎస్ఎంసి సభ్యులు, పూర్వ విద్యార్థుల అసోసియేషన్ సభ్యులు,గ్రామస్తులు మరియు ఉపాధ్యాయులు అభినందించారు

# విజయవంతమైన చెవి, ముక్కు, గొంతు ఉచిత వైద్య శిబిరం





చీరాల, (శుభోదయం న్యూస్):మొదటి దశలో చెవి, ముక్కు, గొంతు సమస్యల్ని గుర్తించి సరైన వైద్యాన్ని పొందాలని ,తెల్ల కార్డు ఉన్నవారికి చీరాలలో అన్ని రకాల చెవి ముక్కు గొంతు ఆపరేషన్లు ఉచితంగా చేయబడుతుందని తెలిపిన ప్రముఖ ఈ ఎన్ టీ స్పెషలిస్ట్ డాక్టర్ సందీప్ వేము. శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ నందు ఉచిత ఈ ఎన్ టీ. వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు, ఈ వైద్య శిబిరంలో సుమారు 65 మంది వినియోగించుకున్నారని మరియు తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్లుఎముకల ఆపరేషన్లు, కడుపుకు సంబంధించిన ఆపరేషన్లు, కిడ్నీలో రాళ్ళు వున్నవారికి ,మూత్ర సంబంధిత ఆపరేషన్లు, డయాలసిస్ సేవలను డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా అందించడును అని తెలిపిన డాక్టర్ తాడివలస దేవరాజు, ఈ వైద్య శిబిరంలో శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ దివ్య, షుగర్ స్పెషలిస్ట్ కుమార్, డాక్టర్ తాడివలస కుమార్,జిఎం తాడివలస సురేష్ , మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# కిసాన్ సేవా రత్న అవార్డు అందుకున్న మాజీ జడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలోని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ విజ్ఞాన ప్రతిష్ఠన్ జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సుకి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,భువనగిరి ఎంపీ చామలకిరణ్ కుమార్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య రాష్ట్ర నాయకులు మోత్కుపల్లి నరసింహులు రాష్ట్ర నాయకురాలు కల్వ సుజాత,గాంధీ గ్లోబల్ ఫ్యామిలీసభ్యులు కోదండరాం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాజేందర్ రెడ్డి పానుమటి పావని జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకూర్లవెంకటేశం వాకిటి రాంరెడ్డి హాజరయ్యారు. ఈకార్యక్రమంలో మండల మాజీ జడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి డిసిసి ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి కి కిసాన్ సేవ రత్న అవార్డును మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అందజేశారు. ఈ గ్లోబల్ సదస్సులో వేణురెడ్డి భవానిరెడ్డి,జిల్లా అధికారులు కలెక్టర్ హనుమంతరావు,అన్ని డిపార్ట్మెంట్ల అధికారులు జిల్లాల నుండి మరియు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో రైతులు రైతు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ వేషధారణీలో చిన్నారులు పాల్గొన్నారు, సేంద్రియము స్టాల్స్ ఏర్పాటు చేశారు,రైతులను ఘనంగా సన్మానించడం జరిగింది.

# పివి రావుకు ఘన నివాళి



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పీవీ రావు 19వ వర్ధంతి సందర్భంగా ఆదివారం వలిగొండ మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పేరుమాండ్ల యాదగిరి, సీనియర్ నాయకులు మామిండ్ల రత్నయ్య, రాపోలు పవన్ కుమార్, కట్ట దానయ్య, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక సేవే నా ధ్యేయం: యువ నాయకుడు హరి స్పష్టం..




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (స్టాఫ్ రిపోర్టర్) కొమ్ము శ్రీనివాసరావు.(శుభోదయం న్యూస్): డిసెంబర్..22. అన్ని వర్గాల కార్మికులకు సేవ చేయడమే నా ధ్యేయమని. టి. ఎన్. టి .యు. సి. కార్మిక సంఘం నాయకుడు. కనకమెడల. హరి ప్రసాద్ స్పష్టం చేశారు. గత మూడు సంవత్సరాల క్రితం జరిగిన .ఐ.టి.సి. బి.పి.ఎల్. ఎన్నికల్లో. టి ఎన్. టి .యు .సి. కార్మిక సంఘం తరపున పోటీ చేసి విజయం సాధించిన ఆయన. 2025. సంవత్సరం .జనవరి నెలలో. జరగబోవు కార్మిక సంఘం ఎన్నికలకు ఆయన సన్నద్ధమైనారు. అందులో భాగంగానే నిన్న శనివారం. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ను కలిసేందుకు సారపాక నుండి భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. గత 13.వ. మెరుగైన వేతన ఒప్పందంలో. కార్మికుల జీవన ప్రమాణాలు పెంచేందుకు. టిఎన్టియుసి కార్మిక సంఘం యువ నాయకుడు. హరి ప్రసాద్ . చాలా కృషి చేశారని పలువురు కార్మికులు తెలిపారు. ప్రతినిత్యం కార్మికులకు అందుబాటులో ఉంటూ ప్రతి సమస్య పై స్పందిస్తూ కార్మిక లోకానికి ఎంతో మేలు చేశారని. గత ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి కార్మికులకు అండగా నిలిచారని స్థానిక కార్మికులు కొందరు తెలిపారు. ఈ సందర్భంగా. టి.ఎన్ టి యు.సి. కార్మిక సంఘం యువ నాయకుడు. కనకమెడల. హరి ప్రసాద్ మాట్లాడుతూ. గత ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి ఎంతో లబ్ధి చేకూర్చానని కార్మికులకు పర్మినెంట్ దగ్గర నుండి రిటైర్మెంట్ వరకు. లాభం చేకూరేలా వారి. కుటుంబాలకు మేలు జరిగేలా మెరుగైన ఒప్పందాలు యజమాన్యంతో కుదుర్చుకొని కార్మికులకు అండగా నిలిచానని ఆయన వివరించారు. కార్మికులకు మేలుజరిగే కీలక ఒప్పందాలలో. టిఎన్టియుసి. కార్మిక సంఘం ముందుంటుందని ఆయన స్పష్టం చేశారు. మా కార్మిక సంఘం పై నమ్మకంతో ఇటీవల కాలంలో ఇతర సంఘాల నుండి సుమారు 40 మంది కార్మికులు. టి .ఎన్ .టి యు .సి. కార్మిక సంఘములు జాయిన్ అయ్యారని ఆయన చెప్పారు. ఇప్పుడున్న పరిస్థితులను బట్టి. నిస్వార్థ కార్మిక సంఘం నాయకుడు. కనకమెడల. హరి ప్రసాదను. మరోసారి కార్మిక సంఘం నాయకుడిగా గెలిపించుకొవాలని. పలువురు కార్మికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు...14.వ మెరుగైన వేదన ఒప్పందంలో అన్ని వర్గాల కార్మికులకు మేలు జరగాలంటే. ఒక్క టి .ఎన్ టి.యు.సి.కే సాధ్యమని. అందుకే యువ నాయకుడైన కనకమెడల. హరి ప్రసాదు ను మరోసారి గెలిపించుకోవాలని కార్మికులు ఎదురుచూస్తున్నారు.

# ఘనంగా కాక (వెంకటస్వామి) వర్ధంతి కార్యక్రమం

### గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) దివంగత నేత మాజి కేంద్ర మంత్రి వర్యులు స్వర్గీయ ( కాక ) వెంకటస్వామి గారి 10 వ వర్ధంతి సందర్భంగా ఈరోజు గోదావరిఖని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాక విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నగర మేయర్ బంగి అనిల్ కుమార్ మరియు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి గారు హాజరై కాకా సేవలను కొనియాడారు కాక వెంకటస్వామి ఈ ప్రాంతానికి చేసిన సేవలను తెలియజేస్తూ సింగరేణి కార్మికులకు ఎనలేని



సేవలు చేశారని వారికి పెన్షన్స్ స్కీం అమలు చేయడంలో కీలకపాత్ర కాక పోషించాలని , సింగరేణి ఆర్థిక నష్టాల్లో ఉన్నప్పుడు కార్మికులకు ఎలాంటి నష్టం జరగకుండా బి ఎఫ్ ఐ ఆర్ నుండి కాపాడిన ఘనత కాక వెంకటస్వామి గారి దేనని గుర్తు చేశారు పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీగా కేంద్ర మంత్రిగా సుదీర్ఘంగా ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేశారని అంతేకాకుండా ఆర్ ఎఫ్ సి ఎల్ పునరుద్ధరణకు కేంద్రంతో మాట్లాడి పదివేల కోట్లకు పైగా ఋణాన్ని మాఫీ చేపించిన ఘనత వారి కుమారుడైన వివేక్ గారిదేనని కాక వెంకట స్వామి గారి మనవడు గడ్డం వంశి గారు పెద్దపల్లి పార్లమెంటు సభ్యునిగాకాక అడుగుజాడల్లో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని కొనియాడారు వారి యొక్క త్యాగాలను వారి యొక్క సేవలను ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త గుర్తెరిగి కాక అడుగుజాడల్లో నడవాలని పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పిమల్లికార్జున్,ది టి బాలరాజు, కార్పొరేటర్లు ముస్తఫా, అడ్డాల స్వరూప రామస్వామి, దుబాసి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయిని ఓదెలు యాదవ్, కొప్పుల శంకర్, గట్ల రమేష్, యుగంధర్, వెంకటరమణ యాకూబ్, అనుమ సత్యనారాయణ, అల్లి శంకర్ , అనుమాస శ్రీనివాస్, వెంకటరమణ,శ్రీనివాసరెడ్డి,రాచకొండ కోటేశ్వర్లు, నర్సింగ్, మోహిద్ సన్నీ, ఇండ్ల ఓదెలు, లక్ష్మయ్య, విజయ్, మధు, రఫీక్, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖని ఆర్టీసీ డిపో లో ఘనంగా జరిగిన మినీ క్రిస్మస్ వేడుకలు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్) ప్రపంచం లోనే అతి పెద్ద పండుగ, ప్రభుయిన యేసు క్రీస్తు వారి జన్మదిన సందర్భంగా కుల మతాలకు అతీతంగా స్థానిక డిపో లో ఆర్టీసీ డ్రైవర్ డేవిడ్ చిట్టి బాబు గార్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముందస్తు క్రిస్మస్ వేడుకలు ప్రతి సంవత్సరం లాగే ఘనంగా నిర్వహించారు. స్థానిక సిఎస్ఐ చర్చి సంగ కాపరి రేవ్ లక్ష్మణ్ జాకబ్ లోక రక్షకుడైన యేసు ప్రభు దైవ సందేశాన్ని అందించారు అనంతరం కేక్ కటింగ్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకకి ముఖ్య అతిథులుగా డిపో అధికారులు సంధ్య రాణి (ఎం ఫ్ ),హరి శేఖర్ (ట్రాఫిక్ ఎస్పై ) లింగయ్య (టి టు ) ఒలి మొహ్మద్ (హెడ్ గార్డ్ ) హాజరయారు. ఈ కార్యక్రమానికి అంజయ్య , ఆకాశ్ , ముస్తాక్ , అనిల్ , విద్యాకర్ , లత , కె కె రాజు , లక్ష్మణ్ , సారయ్య, అబ్రహాం, స్టీవెన్ , తిరుమల ,యోహాన్, బూమయ్య ,రాంచందర్,టి కె స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కాకకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే విజయరమణ రావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) డిసెంబర్-22: మాజీ కేంద్ర మంత్రివర్యులు, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు. గడ్డం వెంకట స్వామి కాకా వర్ధంతి సందర్భంగా సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలోని వారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్. సుల్తానాబాద్ మార్కెట్ ఛైర్మన్ మినుపాల ప్రకాష్ రావు. గాజుల రాజమల్లు. సాయిరి మహేందర్. అబ్బయ్య గౌడ్. రవి. సజ్జత్. కాంగ్రెస్ నాయకులు. కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి పట్టణంలో చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయన్ని ప్రారంభించిన....ఎమ్మెల్యే విజయ రమణారావు



ఉమ్మడి కరీంనగర్ జిల్లా బ్యూరో - శ్రీనివాస్ (శుభోదయం న్యూస్) డిసెంబర్-22: చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు



విచ్చేసి కార్యాలయ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఇట్టి ప్రారంభోత్సవానికి పెద్దపల్లి పట్టణానికి చెందిన చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కమల్ కిషోర్. సెక్రటరీ మస్రత్. కోశాధికారి జయ ప్రకాష్. ఉపాధ్యక్షులు వినోద్ కుమార్. మరియు జాయింట్ సెక్రెటరీ పరమేష్, కార్యవర్గ సభ్యులు నర్సింగరావు. గంగుల రవి ప్రకాష్. శ్రీనివాస్. పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్తలు బాలకిషన్ జకోటియ. వేముల రామ్మూర్తి. ఎంఏ మోయుద్. పైడా లక్ష్మయ్య. దేవరకొండ రాజు. మరియు పట్టణానికి చెందిన వివిధ వ్యాపారవేత్తలు పాల్గొనడం జరిగింది.

# యూఎస్ ఫెడ్ రిజర్వ్.. టాప్-10 సంస్థల ఎం-క్యాప్ రూ.4.95 లక్షల కోట్లు ఆవిరి.. టీసీఎస్..




రిలయన్స్‌లకు భారీ లాస్..! %మీుతీనెవ్ ఝుజూఝుశ్రీఱయ్ఱశీఅ% ఎ గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ టాప్-10 సంస్థలు తమ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,95,061 కోట్లు కోల్పోయాయి. యూఎస్ ఫెడ్ రిజర్వ్.. టాప్-10 సంస్థల ఎం-క్యాప్ రూ.4.95 లక్షల కోట్లు ఆవిరి.. టీసీఎస్.. రిలయన్స్‌లకు భారీ లాస్..! గతవారం దేశీయ స్టాక్ మార్కెట్లలో ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ టాప్-10 సంస్థలు తమ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.4,95,061 కోట్లు కోల్పోయాయి. ఈక్విటీ మార్కెట్లలో బేరిష్ ట్రెండ్ దీనికి కారణం. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, రిలయన్స్ భారీగా నష్టపోయాయి. గతవారం బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 4,091.53 పాయింట్లు (4.98 శాతం) పతనమైంది. 2022 జూన్ తర్వాత ఎన్ఎస్ఈ నిఫ్టీ 4.77 వాతం నష్టంతోపాటు భారత్ ఈక్విటీ మార్కెట్ భారీగా పతనం కావడం ఇదే ప్రథమం. వడ్డీరేట్ల తగ్గింపుపై యూఎస్ ఫెడ్ రిజర్వ్ ప్రకటన వల్ల ఇన్వెస్టర్ల సెంటిమెంట్ బలహీన పడింది. నాలుగు సార్లు వడ్డీరేట్లు తగ్గిస్తారన్న అంచనాలకు బదులు 2025లో రెండు సార్లు మాత్రమే వడ్డీరేట్లు తగ్గిస్తాం అని యూఎస్ ఫెడ్ రిజర్వ్ చైర్మన్ జెరోమ్ పావెల్ తెలిపారు. టీసీఎస్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,10,550.66 కోట్లు నష్ట పోయి రూ.15,08,036.97 కోట్లకు చేరుకున్నది. రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎం-క్యాప్ రూ.91,140.53 కోట్ల పతనంతో రూ.16,32,004.17 కోట్ల వద్ద స్థిర పడింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.76,448.71 కోట్లు కోల్పోయి రూ.13,54,709.35 కోట్ల వద్ద నిలిచింది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ.59,055.42 కోట్లు నష్టంతో రూ.8,98,786.98 కోట్ల వద్ద ముగిసింది. భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.43,909.13 కోట్లు నష్టంతో రూ.7,25,125.38 కోట్లకు చేరుకున్నది. ఐసీఐసీఐ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.41,857.33 కోట్ల పతనంతో రూ.9,07,449.04 కోట్ల వద్ద ముగిసింది. ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.32,300.2 కోట్ల పతనంతో రూ.7,98,086.90 కోట్ల వద్ద నిలిచింది. భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) ఎం-క్యాప్ రూ.20,050.25 కోట్ల నష్టంతో రూ.5,69,819.04 కోట్ల వద్ద స్థిర పడింది. హిందూస్థాన్ యూనీ లివర్ ఎం-క్యాప్ రూ.12,805.27 కోట్లు పతనమై రూ.5,48,617.81 కోట్లకు చేరుకుంది. ఐటీసీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.6,943.5 కోట్లు పతనమై రూ.5,81,252.32 కోట్ల వద్ద ముగిసింది. గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత బీఎస్ఈ-10 సంస్థల్లో టాప్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ కొనసాగుతున్నది. తర్వాతీ స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంకు, భారతీ ఎయిర్ టెల్, ఇన్ఫోసిస్, భారతీయ స్టేట్ బ్యాంక్, ఐటీసీ, ఎల్ఐసీ, హిందూస్థాన్ యూనీ లివర్ (హెచ్‌యూఎల్) నిలిచాయి.

## ఉత్తర భారతాన్ని వణికిస్తున్న చలి.. జమ్ముకాశ్మీర్‌లో మైనస్ డిగ్రీలు



న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా చలి తీవ్రత పెరిగింది. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీతో పాటు ఉత్తర భారత్‌ను వణికిస్తోంది. దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఆదివారం ఉదయం 5.30 గంటలకు కనిష్ఠ ఉష్ణోగ్రత 8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఆదివారం ఉదయం సఫ్దర్‌జంగ్ మరియు పాలెం ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 7.3 డిగ్రీలు, 8.8 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైనట్లు భారత వాతావరణ శాఖ (ఐఎండి) తెలిపింది. వాయు నాణ్యతా సూచీ (ఏక్యూఐ) '398' చాలా పేలవమైన కేటగిరీలో కొనసాగుతోంది. పొగమంచు కారణంగా దృశ్యమాన్యత (విజిబిలిటీ) తక్కువగా ఉన్నట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ (సిపిసిబి) పేర్కొంది. శనివారం ఉదయం 7 గంటలకు ఏక్యూఐ 388గా నమోదైంది. రాజస్థాన్‌లోనూ చలి తీవ్రత కొనసాగుతోంది. అజ్మీర్ నగరంలో తీవ్ర పొగమంచు కమ్ముకుంది. కనిష్ఠ ఉష్ణోగ్రత 11 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. జమ్ముకాశ్మీర్‌లో ఉష్ణోగ్రతలు మైనస్ డిగ్రీలకు పడిపోయాయి. శ్రీనగర్‌లో ఆదివారం ఉదయం 8.30గంటల ప్రాంతంలో -3.2 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. దాల్ సరస్సు గడ్డ కట్టింది.

## రాహుల్ గాంధీకి కోర్టు నోటీసులు



లక్నో : పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో కుల గణనపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించి లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి బరేలీ జిల్లా కోర్టు నోటీసులు జారీ చేసింది. జనవరి 7న కోర్టుకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలని పంకజ్ పాఠక్ అనే వ్యక్తి న్యాయ స్థానాన్ని ఆశ్రయించారు. రాహుల్ వ్యాఖ్యలు దేశంలో అంతర్యుద్ధం, విభజన, అశాంతిని ప్రేరేపించే అవకాశం ఉందని, న్యాయపరమైన జోక్యం అవసరమని ఆరోపిస్తూ కోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. ముందుగా ప్రత్యేక ఎంపీ,ఎమ్మెల్యే కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా విచారణకు తిరస్కరించింది. దీంతో తాజాగా తాను జిల్లా కోర్టును ఆశ్రయించగా విచారణ చేపట్టిన కోర్టు రాహుల్ గాంధీకి నోటీసులు పంపినట్లు పిటిషనర్ తెలిపారు.

### హైదరాబాద్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో

హైదరాబాద్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో కులగణనపై రాహుల్ గాంధీ మాట్లాడారు. బీజేపీపై విమర్శలు గుప్పిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో ఆర్థిక, సంస్థాగత సర్వే నిర్వహిస్తామని చెప్పారు. "ఇతర వెనుకబడిన తరగతులు (ఓబీసీలు), షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీలు), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీలు), మైనారిటీలకు చెందిన వారు ఎంత మంది ఉన్నారో తెలుసుకోవడానికి మొదట దేశవ్యాప్త కుల గణనను నిర్వహిస్తాం. ఆ తర్వాత ఆర్థిక, సంస్థాగత సర్వే నిర్వహిస్తాం'అని చెప్పారు. ఈ వ్యాఖ్యలపై పిటిషనర్ కోర్టుకు వెళ్లినట్లు జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. దీనిపై మరింత స్పష్టత రావాల్సి ఉంది.

## పొత్తులేదు.. బీఎంసీ ఎన్నికల్లో మాది ఒంటరి పోరే



ముంబై: మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడీ(ఎంవీఏ) కూటమిగా జట్టుకట్టిన శివసేన(యూబీటీ), ఎన్సీపీ(ఎస్పీ), కాంగ్రెస్‌ల మధ్య లుకలుకలు నెమ్మదిగా బయటపడుతున్నాయి. వచ్చే ఏడాది జరగబోయే బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్(బీఎంసీ) ఎన్నికల్లో ఎంవీఏ మిత్రులతో పొత్తు పెట్టుకోవడం కష్టమేనని శివసేన(యూబీటీ) నేత సంజయ్ రౌత్ అన్నారు. బీఎంసీ ఎన్నికల్లో ఒంటరిగా పోటీచేసే అవకాశం ఉందని ఆయన సూచనప్రాయంగా చెప్పారు. శనివారం ముంబైలో మీడియాతో రౌత్ మాట్లాడారు. దేశ వాణిజ్యరాజధాని ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌ను అవిభాజ్య శివసేన ఏకంగా పాతికేళ్లపాటు అప్రతిహతంగా ఏలింది. 1997 నుంచి 2022దాకా బీఎంసీపై శివసేన పట్టుకొనసాగిన విషయం విదితమే. "ఈసారి మున్సిపల్ ఎన్నికల్లో కూటమిగా కాకుండా ఒంటరిగానే బరిలో దిగుదామని మా శివసేన కార్యకర్తలు పట్టుబడుతున్నారు. అందుకే వారితో ఈ అంశాన్ని చర్చించేందుకు పార్టీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే సమావేశం అవుతున్నారు"అని రౌత్ వెల్లడించారు. కూటమిలో విభేదాలున్నాయన్న వాదనను రౌత్ తోసిపుచ్చారు. "శివసేన రెండుగా చీలకముందుకూడా మేం గతంలో బీజేపీతో కలిసి ఉన్న సందర్భాల్లోనూ ఎన్నికల్లో మేం ఒంటరిగా పోటీచేశాంకదా. పుణె, పింప్రి-చించ్వాడ్, నాసిక్ పురపాలికల్లో ఎంవీఏ కూటమి ఉమ్మడిగానే పోటీచేస్తుంది "అని రౌత్ అన్నారు. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల మాదిరే అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్సీపీ, బీజేపీలతో శివసేన ఉమ్మడిగా మహాయుతి కూటమిగా బీఎంసీ ఎన్నికల్లో బరిలో దిగుతామని శివసేన చీఫ్ ఏక్‌నాథ్ షిండే స్పష్టం చేశారు. ని

## పాఠశాల సహా వేర్వేరు చోట్ల ఇజ్రాయిల్ దాడి.. 17 మంది మృతి



కైరో : గాజాపై ఇజ్రాయిల్ అమానుష దాడులు కొనసాగుతున్నాయి. తాజాగా గాజాలోని మూసా బిన్ నుసైర్ పాఠశాలతో పాటు పలు చోట్ల ఇజ్రాయిల్ జరిపిన వైమానిక దాడుల్లో 17 మంది పాలస్తీనియన్లు మరణించారు. ఆస్పత్రిని కూడా ఖాళీ చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు పాలస్తీనా వైద్య సిబ్బంది తెలిపింది. గాజా నగరంలో నిరాశ్రయులైన కుటంబాలకు ఆశ్రయం కల్పిస్తున్న మూసాబిన్ నుసైర్ పాఠశాలపై జరిపిన దాడిలో చిన్నారులతో పాటు ఎనిమిది మంది మరణించారని పేర్కొంది. గాజాలోని ఓ కారుపై జరిపిన దాడిలో నలుగురు మరణించగా, గాజాకు దక్షిణాన రఫా, ఖాన్ యూనిస్‌లపై జరిపిన వేర్వేరు వైమానిక దాడుల్లో సుమారు ఐదుగురు మరణించారని తెలిపింది. ఉత్తర గాజాలోని జబాలియా శిబిరానికి సమీపంలో బీట్ లాహియా, బీట్ హనౌన్‌లలో అక్టోబర్ నుండి ఇజ్రాయిల్ సైన్యాన్ని మోహరించిన సంగతి తెలిసిందే. ఆస్పత్రిని ఖాళీ చేయాల్సిందిగా, రోగులను మరో ఆస్పత్రికి తరలించాల్సిందిగా ఆదేశాలు జారీ చేసినట్లు కమల్ అద్వాన్ హాస్పిటల్ డైరెక్టర్ హుస్సామ్ అబు సఫియా పేర్కొన్నారు. అంబులెన్స్‌లు అందుబాటులో లేనందున రోగులను తరలించడం అసాధ్యమని ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో హమాస్ ఉగ్రవాదులు కార్యకలాపాలు నిర్వహిస్తున్నారని, తమ సైనికులపై దాడులు చేపట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారని ఇజ్రాయిల్ ఆర్మీ ఆరోపించింది.

# అడవుల రక్షణ బాధ్యత ఆదివాసీలదేనా?



దేశ వనరులను కాపాడాల్సిన బాధ్యత కేవలం ఆదివాసులదే కాదు, మిగతా వారిపై కూడా ఉంది. సహజ వనరులను కాపాడే క్రమంలో ఆదివాసీల జీవితాలు బలవుతున్నాయి. బీర్సాముండా, గుండాదర్, కుమ్రం భీం పోరాట ఫలితంగా రాజ్యాంగంలో ఆదివాసీలకు ప్రత్యేక రక్షణ కల్పిస్తూ 1/70, 1996 పేసా, 2006 అటవీ హక్కుల చట్టాలు రూపుదిద్దుకున్నాయి. ఆదివాసీల అభ్యున్నతే వీటి లక్ష్యం. కానీ, పాలకులు ఆ చట్టాలను అమలు చేయడం లేదు. కొద్ది నెలలుగా మధ్య భారతదేశంలో, ముఖ్యంగా ఛత్తీస్‌గఢ్‌లో ఆదివాసీల మీద పెద్దఎత్తున అణచివేత కొనసాగుతున్నది. ఆదివాసీ గూడెంల సమీపంలో వందలాది పోలీసు క్యాంపులను ఏర్పాటు చేసి వారిని ఆందోళనకు గురిచేస్తున్నారు. మూలవాసీ బచావో మంచ్ నాయకుడు రఘు మాటల్లో ఈ దేశ వనరులను కాపాడేందుకు ఆదివాసులు చేస్తున్న పోరాటాన్ని మిగతా సమాజం పట్టించుకోవడం లేదు. ఇది ఆదివాసీలకు సంబంధించిన సమస్యగా అందరూ చూస్తున్నారు. 1980 నుంచి మావోయిస్టులు ఆదివాసీ సమాజంలోకి, దండకారణ్యంలోకి ప్రవేశించి అక్కడ జరిగే అమానుషం, ఫారెస్టు వాళ్ల దోపిడీలను అరికట్టడం కోసం కృషి చేశారు. కానీ, 1993లో ప్రత్యేక చట్టం వచ్చాక దండకారణ్యంలోని కోట్లాది విలువైన వనరులపై కార్పొరేట్లు, సామ్రాజ్యవాదులు, పెట్టుబడిదారుల కన్నుపడింది. వనరుల దోపిడీకి ఆదివాసుల భూములను ఆక్రమించేందుకు నాటి నుంచి నేటి వరకు వారు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆదివాసీలకు మావోయిస్టులు మద్దతుగా ఉన్నందుకే 2005లో సల్వాజుడుం మారణ హోమాన్ని సృష్టించారు. ఐదేండ్లలో మూడు వేల గ్రామాలను దగ్ధం చేశారు. 450 మందిని అతి కిరాతకంగా హత్య చేశారు. ఆ క్రమంలోనే ఎర్రబోరు, డోర్నపాలు, కుంట ప్రాంతాల్లో సల్వాజుడుం బేస్ క్యాంప్‌లుగా మార్చి ఒక్కొక్క క్యాంపులో 50 వేలకు పైగా ఆదివాసీలను నిర్బంధించిన స్థితిని మనందరం చూశాం. చివరికి ప్రొఫెసర్ నందిని సుందర్ పోరాటం, జస్టిస్ సుదర్శన్ తీర్పు కారణంగా సల్వాజుడుం రద్దయిందేమో కానీ, దాని మరొక రూపం డీఆర్‌జీ నేటికీ వేటాడుతూనే ఉన్నది. ఆదివాసీల నిర్బంధంపై మాట్లాడినందుకు సునీత పొట్టం అనే ఆదివాసీ, మూలవాసీ బచావో మంచ్ నాయకురాలిని బలవంతంగా అరెస్టు చేశారు. అదేవిధంగా 2021 నుంచి సిలింగేర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన సాయుధ బలగాల క్యాంపులకు వ్యతిరేకంగా మూలవాసీ బచావో మంచ్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. మరోవైపు ఆదివాసులందరూ మావోయిస్టులేననే దుర్మార్గమైన ప్రచారాన్ని ప్రభుత్వం చేస్తున్నది. ఈ మధ్య జరిగిన ఎన్‌కౌంటర్లు, ఆదివాసీల నిర్బంధంపై మాట్లాడుతున్న హక్కుల నేతలను సైతం పోలీసులు బెదిరిస్తున్నారు. ఆదివాసీల సమస్యల గురించి ఎవరూ మాట్లాడొద్దా? ఇదే విధంగా సోనిసూరీ అనే ఆదివాసీ హక్కుల కార్యకర్తను నిర్బంధించారు. చనిపోయిన భర్తను చూసేందుకు కూడా ఆమెకు అనుమతి ఇవ్వలేదు. తమ హక్కుల కోసం పోరాడుతున్న యువతను అణచివేస్తున్నారు. దీన్ని అందరూ ఖండించాల్సిన అవసరం ఉన్నది. ఇప్పటికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో కగార్ మారణకాండ కొనసాగుతూనే ఉంది. ఆదివాసీల హక్కులను కాపాడాల్సిన ప్రభుత్వాలు కార్పొరేట్ల దోపిడీకి సహకరిస్తున్నాయి. ప్రభుత్వాలే దళారీగా మారి పెట్టుబడిదారులకు సహజ వనరులను అప్పగించడం దారుణం. 2009లో మావోయిస్టు పార్టీ దేశానికి ప్రమాదకరమని అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ప్రకటించారు. చెప్పినట్టే ఏకపక్ష దాడులకు దిగారు. సరిహద్దుల్లో ఉండాల్సిన సాయుధ బలగాలు మధ్యభారతంలోకి ప్రవేశించాయి. అదే ఇప్పుడు ఆపరేషన్ కగార్‌గా మారింది. ఇప్పుడు దంతెవాడ, బస్తర్ ప్రాంతాలతో పాటు బీజాపూర్ జిల్లా కూడా ఇనుప ఖనిజపు పుట్టినిల్లుగా మారింది. ఛత్తీస్‌గఢ్‌లోని ఇనుప ఖనిజ నిల్వలను వెలికితీసేందుకు ఒక స్టీల్ కంపెనీతో రాష్ట్ర ప్రభుత్వం 2005లో ఒప్పందం కుదుర్చుకున్నది. దానికి తోడు నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్‌ఎండీసీ) ఈ ప్రాంతంలో ఇనుప ఖనిజ నిల్వలను వెలికితీసేందుకు పనిచేస్తున్నది. కంపెనీలతో జరిగిన ఒప్పందాల వల్లనే ప్రభుత్వాలపై ఒత్తిడి పెరుగుతున్నది. తద్వారా ప్రజలను చంపైనా సరే వనరులను అప్పగించాలనే స్థితికి ప్రభుత్వాలు చేరిపోయాయి. ఈ దోపిడీకి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు కొనసాగిస్తున్నందున వాటిని అణచివేసేందుకు అనేక రకాల ఆపరేషన్లు జరుగుతున్నాయి. అందులో భాగంగానే ఆదివాసీ ఉద్యమాలపై ఉక్కుపాదం మోపుతూ 2009లో ఆపరేషన్ గ్రీన్ హంట్, 2017లో ఆపరేషన్ సమాధాన్, నేడు ఆపరేషన్ కగార్ పేరిట ఆదివాసీల హత్యాకాండ కొనసాగుతున్నది. వేలాది మంది ఆదివాసీలు ఎన్‌కౌంటర్ అయ్యారు. ఈ ఏడాది జనవరి 1న బీజాపూర్ జిల్లా ముగ్దుం గ్రామానికి చెందిన 6 నెలల సోడి మంగ్లీతో మొదలైన హత్యాకాండ 275కు చేరింది. తెలంగాణలోనూ సెప్టెంబర్ 5న రఘునాథపాలెంలో ఏడుగురిని హతమార్చారు. డిసెంబర్ 1న ఆరుగురికి విషం పెట్టి మరీ కాల్చిచంపారు. కనీసం ఆ మరణాలపై సత్యశోధన చేయడానికి కూడా ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడం లేదు. ప్రస్తుతం ఛత్తీస్‌గఢ్ నిషేధిత ప్రాంతంగా మారిపోయింది. హక్కుల సంఘాలకు అనుమతి ఇవ్వడం లేదు. ఎమర్జెన్సీ కాలంలోనూ ఇంతటి దారుణమైన పరిస్థితి లేదు. అందుకే ప్రజలు స్పందించాలని కురుసం శంకర్, రఘు లాంటి మేధావులు కోరుతున్నారు. ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ అణచివేతలు ఎన్నడికీ విజయవంతం కావు. తెలంగాణ ఉద్యమమే అందుకు నిదర్శనం. మావోయిస్టుల సాకుతో ఆదివాసీలను నిర్బంధిస్తే ఉద్యమాలు ఆగవు. ప్రజాస్వామిక పోరాటాలను నిషేధించిన ప్రభుత్వాలు ఎక్కువ కాలం మనుగడ సాగించవు. పాలించే నైతిక హక్కును పాలకులు కోల్పోతారు. ఈ నేపథ్యంలో ప్రజా ఉద్యమాల పట్ల ప్రభుత్వాలు ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించాలి. మూలవాసీ బచావో మంచ్‌పై నిషేధం ఎత్తివేయాలి. మరీ ముఖ్యంగా ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని పౌరహక్కుల సంఘం డిమాండ్ చేస్తున్నది. ఆదివాసీలపై చేస్తున్న హత్యాకాండ పట్ల ప్రజల నుంచి మద్దతు దక్కని పక్షంలోనే ప్రభుత్వాలు అత్యంత దారుణంగా నరమేధాన్ని సృష్టిస్తాయి. ఈ విధానాన్ని మనమంతా ఖండించాలి. దేశ మూలవాసులైన ఆదివాసుల జీవించే హక్కును కాపాడుదాం. ఆపరేషన్ కగార్, ఆదివాసీ హననానికి వ్యతిరేకంగా గొంతెత్తుదాం.

# కేటీఆర్‌పై సర్కార్ కుట్రలు దేనికి?




'కొండను తవ్వి ఎలుకను పట్టుకున్న' చందంగా ఉన్నది రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి సర్కార్ తీరు. 'ఫార్ములా-ఈ' కార్ రేస్‌లో అవినీతి జరిగిందంటూ ఏడాది నుంచి వెతికి వెతికి మరీ 'చెయ్యి' కాల్చుకున్నది. బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులను ఏదో ఒక రకంగా జైలుకు పంపాలనే ఫ్రస్టేషన్‌తో ఉన్న ప్రభుత్వం 'అడవికి కట్టెలు మోసినట్టు' పసలేని అంశాన్ని భుజానికెత్తుకొని అభాసుపాలయ్యే చర్యలు చేపట్టింది. నిజానికి గడిచిన ఏడాది కాలాన్ని రాష్ట్ర కాంగ్రెస్ సర్కార్ సరిగ్గా ఉపయోగించుకొని ఉంటే, ఇటీవల ముగిసిన మహారాష్ట్ర ఎన్నికల్లోనే కాదు, జాతీయస్థాయిలో కాంగ్రెస్ అధిష్ఠానం చేస్తున్న 'మార్పు' నినాదం భవిష్యత్తుకు బాటలు చూపేది. కానీ, దుందుడుకుతనం, వెగటు మాటలు, అనవసర చర్యలతో చారిత్రక అవకాశాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం చేజేతులా పాడుచేసుకున్నది. ఫలితంగా ఏడాది కాలంలోనే ఎనలేని వ్యతిరేకతను మూటగట్టుకున్నది. ఇప్పుడు రాష్ట్ర నలుమూలలా కాంగ్రెస్, రేవంత్‌రెడ్డి పేరెత్తితేనే ప్రజలు రాయలేని భాషలో తిడుతున్నారు. రైతులు, యువకులు, మహిళలు, బలహీన వర్గాలు, దళితులు తదితర వర్గాల్లో సర్కార్‌పై సన్నగిల్లిన విశ్వాసానికి సంబంధించిన సమాచారం, ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారానో లేదా సర్వే సంస్థలు, మీడియా వర్గాల ద్వారానో ముఖ్యమంత్రి చెవిలో పడకుండా ఉండకపోవచ్చు. అలాంటప్పుడు ఏడాది నిండాకైనా నింపాదిగా ఆలోచించి, ప్రభుత్వానికి పరువు నష్టం కలిగించిన పాలనా చర్యలపై ఆత్మవిమర్శ చేసుకోవాలి. కానీ, దురదృష్టవశాత్తు సీఎం రేవంత్‌రెడ్డితో సహా మొత్తం మంత్రిమండలి తాము పట్టిన కుందేలుకు మూడే కాళ్లన్నట్టు మొండిగా వ్యవహరిస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో అమలు జరిగిన పథకాలపై నిత్యం అవినీతి ఆరోపణలకే రేవంత్ రెడ్డి సర్కార్ కాలమంతా ఖర్చు పెడుతుండటం విడ్డూరం. ఇప్పటికే కాళేశ్వరం, విద్యుత్తు ఒప్పందాలపై కమిషన్‌ల విచారణ పేరిట వితండవాదన వినిపిస్తున్నది చాలదన్నట్టు తాజాగా 'ఫార్ములా-ఈ' రేస్‌ను ముందటేసుకున్నది. రాజకీయ ఆయుధంగా ఈ అంశాన్ని వాడేందుకు కాంగ్రెస్ సర్కార్ కాలుదువ్వుతుండటం మేకపోతు గాంభీర్యాన్ని గుర్తుచేస్తున్నది. అంతేకాదు, రాష్ట్రంలోని ప్రజలందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్నది. లగచర్ల, గురుకులాలు తదితర అనేక సమస్యలపైనే కాకుండా, ఆరు గ్యారెంటీల అమలు కోసం కూడా కేటీఆర్ క్రియాశీలకంగా పోరాడుతుండటం, ప్రభుత్వానికి కంటగింపుగా మారిందనే సంగతి పలు సందర్భాల్లో ప్రభుత్వ పెద్దల మాటల వల్ల తేటతెల్లమైపోయింది. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత కంటగింపుగా మారినా, ప్రభుత్వ పెద్దలు మోపే నేరారోపణల్లో కనీస వాస్తవికత ఉండకపోతే, తెలంగాణ సమాజం ఎంత ఈసడించుకుంటుందో ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోతే ఎలా? ప్రభుత్వానికి లక్ష్యంగా మారిన కేటీఆర్‌పై మోపబడిన కేసులను పరిశీలిస్తే, రాజకీయాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత దారుణమైన ధోరణులను ప్రవేశపెడుతున్నదో అర్థమైపోతున్నది. అసలు ప్రభుత్వం 'ఫార్ములా-ఈ' రేస్ కేసు విచారణను అవినీతి నిరోధక శాఖకు అప్పగించడమే అవగాహన లోపానికి, కక్షపూరిత దృక్పథానికి అద్దం పడుతున్నది. ఈ మొత్తం 'ఫార్ములా-ఈ' రేస్ వ్యవహారంలో కేటీఆర్ గాని, ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ గాని వ్యక్తిగత ప్రయోజనాలకు నయా పైసా వాడుకోనేలేదనే సత్యం విజ్ఞులెవరికైనా తేలికగానే అర్థమవుతుంది. 'ఫార్ములా-ఈ' కార్ రేసింగ్ నిర్వహణ వెనుక నాటి ప్రభుత్వ ఉద్దేశంలో, రాష్ట్ర ప్రయోజనాలు, ప్రతిష్ఠతో ముడిపడిన లక్ష్యాలు తప్ప ఇతర ఏ విధమైన అవినీతి ఆలోచనలకు ఆస్కారమే లేదు. వివిధ వర్గాలపై అక్రమ కేసుల నమోదులో రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికే అరుదైన రికార్డును నమోదు చేసుకున్నది. చివరికి ప్రధాన విపక్ష పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌పై కూడా అన్యాయమైన కేసులు పెట్టే దుస్సాహసానికి ఒడిగడుతుంటే, ప్రజలకు పూర్తి సత్యాలు తెలియాల్సిన అవసరం ఉన్నది. కానీ, కుట్రదారుడికి సత్యాలను ఎదుర్కొనే ధైర్యం ఎక్కడుంటుంది? అందుకే శాసనసభలో అధికార పార్టీ దాడులతో దిగజారి వ్యవహరించింది. పవిత్రమైన చట్టసభలో షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ ఏకంగా బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులకు చెప్పులు చూపించడం కాంగ్రెస్ పార్టీ రౌడీయిజానికి నిలువెత్తు నిదర్శనం. నిర్వహణ ఉద్దేశంలో పారదర్శక దృష్టి కోణం ఉండబట్టే మొదటి దఫా రేస్ నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వం రూ.30 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి, 'గ్రీన్ కో' అనే ప్రైవేట్ పెట్టుబడిదారీ సంస్థను ఒప్పించి, వారితో రూ.110 కోట్ల ఖర్చు పెట్టించింది. ప్రభుత్వం అతి తక్కువ ఆర్థిక భారంతో అంతర్జాతీయ స్థాయి 'ఫార్ములా-ఈ' రేస్ మొదటి ధఫా ఈవెంట్‌ను, నాటి కేసీఆర్ ప్రభుత్వం హైదరాబాద్ వేదికగా సమర్థవంతంగా, అత్యద్భుతంగా నిర్వహించింది. దానివల్ల ప్రత్యక్ష, పరోక్ష మార్గాల ద్వారా రాష్ట్రానికి దాదాపు రూ.700 కోట్ల లాభం చేకూరిందని ప్రఖ్యాత నీల్సన్ సర్వే సంస్థ అధ్యయనంలో వెల్లడైంది. ఆర్థిక ప్రయోజనమే కాదు, విపణి హృదయంలో మన హైదరాబాద్ నగరం కొత్త ప్రఖ్యాతిని పొందింది. దీంట్లో అవినీతి ఎక్కడుంది? దీనిపై విచారణాధికారం ఏసీబీకి ఎక్కడిది? నిజానికి రేస్ నిర్వహణ బాధ్యత మొత్తం బీఆర్ఎస్ ప్రభుత్వమే తీసుకోవాల్సిన పరిస్థితి, తర్వాతి ఏడాది రేస్ నిర్వహణ భాగస్వామ్యం నుంచి ప్రభుత్వం కంటే ఎక్కువ పెట్టుబడి పెట్టే 'గ్రీన్ కో' అనే ప్రైవేట్ సంస్థ చేతులెత్తేయడం ద్వారానే ఏర్పడింది. అయితే, ప్రైవేట్ సంస్థ ఒప్పంద ఉల్లంఘన చేసినట్టు, అంతర్జాతీయ సంస్థ విషయంలో బాధ్యతాయుతంగా నడుచుకునే రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించలేదు కదా! పదేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో దేశానికి తలమానికంగా నిలబెట్టే పాలనా విధానాలు అమలుచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం, ఈ కార్ రేస్ వ్యవహారంలో వెనకడుగు వేసి, రేవంత్‌రెడ్డి సర్కార్ మాదిరిగా రాష్ట్రానికి పరువునష్టం కలిగించలేదు కదా? అందుకే గ్రీన్ కో తప్పుకున్నా, నాటి సర్కారే అన్నీ తానై రెండో దఫా రేస్‌ను మరింత ఘనంగా నిర్వహించే లక్ష్యంతో నిర్ణయాలు తీసుకున్నది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వెనుక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ చెడిపోరాదనే సదుద్దేశం ఉందేకానీ, మరో సంకుచిత ఆలోచన ఎక్కడుంది? వాస్తవానికి గత ప్రభుత్వం అద్వితీయంగా నిర్వహించిన 'ఫార్ములా-ఈ' రేస్‌ను కొనసాగిస్తే, మళ్లీ కేటీఆర్ పేరు ఎక్కడ వినపడుతుందోనని జడిసి, కుట్రపూరితంగా ఎఫ్‌ఈవోతో జరిగిన ఒప్పందాన్ని ఉల్లంఘించింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. దాన్ని దాచి కేటీఆర్‌పై అవినీతి నిరోధక చట్టం-1988 సెక్షన్ 13(1), (ఏ) సెక్షన్13 (2) కింద అభియోగాలు మోపడం రేవంత్‌రెడ్డి సర్కార్ అరాచకానికి నిదర్శనం. పైగా అల్పబుద్ధితో రెండో దఫా 'ఫార్ములా-ఈ' రేస్‌కు మోకాలొడ్డిన హస్తం ప్రభుత్వమే, తెలంగాణకు పేరు తెచ్చిన కేటీఆర్‌పై ఐపీసీ సెక్షన్ 409, 120 బీ లాంటి కేసులు పెట్టడం రేవంత్ రెడ్డిలోని అమానవీయతను తేటతెల్లం చేస్తున్నది. ఈ సత్యాలను శాసనసభ ద్వారా రాష్ట్ర ప్రజల ముందుంచాలనే బీఆర్ఎస్ పార్టీ 'ఫార్ములా-ఈ' రేస్ అంశాన్ని శుక్రవారం నాడు సభలో చర్చకు పెట్టాలని డిమాండ్ చేసింది. వివిధ వర్గాలపై అక్రమ కేసుల నమోదులో రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికే అరుదైన రికార్డును నమోదు చేసుకున్నది. చివరికి ప్రధాన విపక్ష పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌పై కూడా అన్యాయమైన కేసులు పెట్టే దుస్సాహసానికి ఒడిగడుతుంటే, ప్రజలకు పూర్తి సత్యాలు తెలియాల్సిన అవసరం ఉన్నది. కానీ, కుట్రదారుడికి సత్యాలను ఎదుర్కొనే ధైర్యం ఎక్కడుంటుంది? అందుకే శాసనసభలో అధికార పార్టీ దాడులతో దిగజారి వ్యవహరించింది. పవిత్రమైన చట్టసభలో షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ ఏకంగా బీఆర్ఎస్ పార్టీ శాసనసభ్యులకు చెప్పులు చూపించడం కాంగ్రెస్ పార్టీ రౌడీయిజానికి నిలువెత్తు నిదర్శనం. అయితే, ఇంకా దిగ్భ్రాంతికి గురిచేసే అంశమేమిటంటే, సభలో సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని, ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్‌లు అధికార పార్టీకి వంతపాడి, ప్రజా వ్యతిరేక సర్కార్‌ను ఆకాశానికి ఎత్తడం. ఎంఐఎం ఎప్పుడు ఎలా వ్యవహరిస్తుందో సామాన్యులకూ అంచనా ఉన్నది. అయితే కమ్యూనిస్టు పార్టీ ఏకైక ఎమ్మెల్యే కూనంనేని శైలే అందరికీ ఆశ్చర్యం కలిగిస్తున్నది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా బాకాలూదనంతగా, రేవంత్‌రెడ్డి సర్కార్‌ను ఆకాశానికెత్తడం శాసనసభ సమావేశాలు చూస్తున్నవారందరికీ అసభ్యంగా అనిపించకమానదు. ఏదేమైనా పదేండ్లలో హైదరాబాద్ వైభవానికి, ఐటీ ఎదుగుదలకు, నగర పాలికల నడవడికకు నూతన చైతన్యాన్ని కల్పించి, ప్రగతిపథంలో నడిపించిన కేటీఆర్ గురించి రాష్ట్రంలోని వారికే కాదు, దేశంలోని బుద్ధి జీవులందరికీ తెలిసిందే. పని రాముడి ప్రతిష్ఠకు కళంకం తేవాలనే సర్కార్ కుట్రలు ఎప్పటిలాగే ఇప్పుడు కూడా పటాపంచలవ్వడం పక్కా.

# బంధం బలోపేతం



కువైట్ సిటీ: రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం గల్ఫ్ దేశమైన కువైట్‌కు చేరుకున్నారు. కువైట్ రాజు షేక్ మెషల్ అల్-అహ్మద్ అల్-జబేర్ అల్-సబా ఆహ్వానం మేరకు ఆయన కువైట్‌లో అడుగుపెట్టారు. భారతదేశ ప్రధానమంత్రి కువైట్‌లో పర్యటిస్తుండడం గత 43 ఏళ్లలో ఇదే మొదటిసారి కావడం విశేషం. రాజధాని కువైట్ సిటీలోని ఎయిర్‌పోర్టులో నరేంద్ర మోదీకి కువై ట్ ఉప ప్రధానమంత్రి షేక్ ఫహద్ యూసుఫ్ సౌద్ అల్-సబాతోపాటు పలువురు మంత్రు లు, ఉన్నతాధికారులు ఘన స్వాగతం పలికా రు. రెండు రోజుల పర్యటనలో మోదీ కువైట్ పాలకులతో భేటీ కానున్నారు. వివిధ కీలక రంగాల్లో భారత్-కువైట్ మధ్య ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యంగా చర్చలు జరుపనున్నారు. అలాగే పలు ముఖ్యమైన ఒప్పందాలు కుదుర్చుకొనే అవకాశం ఉంది. కువైట్‌కు చేరుకున్న తర్వాత మోదీ 'ఎక్స్'లో పోస్టు చేశారు. తన పర్యటన రెండు దేశాల మధ్య స్నేహ సంబంధాలు మరింత బలోపేతం కావడానికి దోహదపడుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. వేర్వేరు రంగాల్లో భారత్, కువైట్ పరస్పరం స హకరించుకుంటూ కలిసికట్టుగా ముందడుగు వేయాలన్నదే తమ లక్ష్యమని వివరించారు. కు వైట్ నాయకులను కలుసుకోవడం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని వెల్లడించారు. మో దీ ఆదివారం ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొంటారు. ఇదిలా ఉండగా, 1981లో అప్పటి భారత ప్రధా ని ఇందిరా గాంధీ కువైట్‌లో పర్యటించారు. ఆ తర్వాత కువైట్‌లో అడుగుపెట్టిన మొదటి ప్రధానిగా నరేంద్ర మోదీ రికార్డుకెక్కారు. ప్రపంచ నైపుణ్య రాజధానిగా ఎదిగే సత్తా భారత్‌కు ఉందని ప్రధాని మోదీ స్పష్టంచేశారు. ఆయన శనివారం కువైట్ సిటీలో 'హలా మోదీ' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. కువైట్‌లో నివసిస్తున్న భారతీయులు హాజరయ్యారు. వారిని ఉద్దేశించి మోదీ మాట్లాడారు. ప్రపంచ ప్రగతిలో మన భారతీయులు గణనీయమైన పాత్ర పోషిస్తున్నారని ప్రశంసించారు. ప్రతిఏటా వందలాది మంది భారతీయులు కువైట్‌కు వస్తున్నారని, ఇక్కడ భారతీయతను చాటిచెబుతున్నారని పేర్కొన్నారు. కువైట్ అనే చిత్రానికి భారతీయ నైపుణ్యాలు అనే రంగులద్దుతున్నారని వివరించారు. భారతీయ ప్రతిభ, సాంకేతికతను కువైట్ సంప్రదాయంతో మేళవిస్తున్నారని చెప్పారు. కువైట్ దేశం మినీ-హిందుస్థాన్‌గా పేరుగాంచిందని గుర్తుచేశారు.

శుభోదయం

సంపాదకీయం

# మను'వాదం' బద్ధలైన వేళ!

## (విశ్లేషణ)

కేంద్ర హోంమంత్రి అమిత్ షా సాక్షాత్తూ రాజ్యసభలో బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ పేరును ఉచ్ఛరిస్తూ చేసిన అహంకారపూరిత వ్యాఖ్యల పట్ల దేశవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. 75 ఏండ్ల భారత రాజ్యాంగంపై చర్చ జరుగుతున్న సమయంలోనే- ఆ రాజ్యాంగ నిర్మాతను అవమానించేలా వ్యాఖ్యలు చేయడం దారుణమని, ఆయన తక్షణం క్షమాపణ చెప్పటంతో పాటు తన పదవి నుంచి వైదొలగాలని విపక్షాలు డిమాండు చేశాయి. పార్లమెంటు బయట పెద్దఎత్తున నిరసన తెలిపాయి. బుధ, గురువారాల్లో కూడా పార్లమెంటులోనూ, దేశవ్యాప్తంగానూ నిరసన కార్యక్రమాలు జరిగాయి. 'అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్.. అంబేద్కర్ అనటం ఫ్యాషనై పోయింది. అదేదో వందసార్లు భగవంతుడి పేరు ఉచ్ఛరించినా స్వర్గలోకంలో స్థానం దొరుకుతుంది." అంటూ అమిత్ షా విపక్షాలపై విరుచుకుపడుతూ, తన మనువాద ధోరణిని బయటపెట్టు కున్నారు. అంబేద్కర్ పేరు ఉచ్ఛరించటమే నేరమన్నట్టుగా అసహనం ప్రదర్శించి, బీజేపీ అసలు బుద్ధిని చూపించుకున్నారు. ప్రతిపక్షాలు అభ్యంతరం చెప్పాకైనా ఆయన చేసిన తప్పుకు లెంపలేసుకొని సభను క్షమాపణ కోరాల్సింది. ఆ పని చేయకపోగా అన్ని సందర్భాల్లాగానే ఈసారి కూడా విపక్షాలపై విరుచుకుపడ్డమే విధానంగా హోంమంత్రి, ఆయన పరివార గణమూ వ్యవహరించటం సిగ్గుచేటు. తగుదునమ్మా అని ప్రధాని మోడీ తన అనుంగు అనుచరుడిని వెనకేసుకురావటం, ఎప్పటిలాగానే నెహ్రూని, కాంగ్రెస్‌ని రంగంలోకి లాక్కొచ్చి పాత పాటలే వల్లెవేయడం దబాయింపు ధోరణికి పరాకాష్ట. అమిత్‌షా అక్కసు వాక్కులు అప్పటికప్పుడు అనుకోకుండా, ఆవేశపరంగా వచ్చినవి కావు. సంఘ పరివారం అణువణువునా అంబేద్కర్ పట్ల జీర్ణించుకొని ఉన్న అసహనపు భావజాలానికి బహిర్గత వ్యక్తీకరణే అది. దేశానికి దశాదిశా నిర్ణయించుకొని, అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగం రూపొందించుకొన్న తరుణంలో నేటి బీజేపీ మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. తాము అత్యంత ప్రామాణికంగా భావించే మనుస్మృతికి స్థానం లేకుండా పోయిందే అని స్వయంగా గోల్వాల్కర్ తమ 'ఆర్గనైజర్' పత్రికలో వ్యాసాలు రాసుకున్నారు. దేశానికి ఈ రాజ్యాంగం పనికిరాదని, మూడు రంగుల జెండా అరిష్టమని పేర్కొనటమే కాదుబీ కొంతమంది రాష్ట్ర ప్రేమి యువదళ్ కార్యకర్తలు 2021లో నాగ్‌పూర్ ఆర్ఆర్ఎస్ కార్యాలయం మీద బలవంతంగా మువ్వన్నెల జెండా ఎగురవేసేదాకా వాళ్లు జాతీయజెండాను గుర్తించలేదు. అవకాశం వచ్చిన ప్రతిసారి రాజ్యాంగంపై విరుచుకుపడడం చాలామంది కాషాయదళ నాయకులకు అలవాటే. గత లోక్‌సభ ఎన్నికల తరుణంలో 400 సీట్లు సాధిస్తే రాజ్యాంగం మార్చి తీరుతామంటూ కొంతమంది బీజేపీ ఎంపీలు బాహాటంగా ప్రకటించిన సంగతి విదితమే! నోటితో నవ్వి నొసటితో వెక్కిరించిన తీరుగానే బీజేపీ అంబేద్కర్ పట్ల వ్యవహరిస్తూ ఉంటుంది. ఆయన విగ్రహానికి భారీగా పూలదండలు వేసి, ఘనంగా కబుర్లు చెప్పటంబీ రాజ్యాంగం నిర్దేశించిన విలువలను, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేయడం ఆ పార్టీ కపట నీతి. మనుస్మృతి అత్యంత దుర్మార్గమైనదని, ఈ దేశానికి ఏమాత్రం పనికిరాదని అంబేద్కరే స్వయంగా దానిని దగ్ధం చేశారు. అలాంటి కాలం చెల్లిన క్రూరమైన మనువాదాన్ని నెత్తిన పెట్టుకొని, సనాతనమే తమ అభిమతంగా ఊరేగే బీజేపీగణం ఇక అంబేద్కర్ మహాశయుడి మార్గాన్ని ఎక్కడ గౌరవిస్తుంది? లోన ఒకటి బోధిస్తూ, అభిమానిస్తూ, బయట రకరకాల రంగులు మార్చే నటనా విన్యాసాలు చేయడంబీ అధికార అవసరాలకు తగ్గట్టుగా అబద్ధాలకు తెగించటం సావార్కర్ కాలం నుంచీ సంఘ్ పరివారానికి అలవాటు. వర్ణవ్యవస్థ విషవలయం నుంచి దేశం బయటపడాలన్న ఆధునాతన ఆచరణ అంబేద్కర్‌దైతే, దేశాన్ని మళ్లీ వెయ్యి పడగల విషపు నాగు నీడలోకి లాక్కుపోవడమే బీజేపీ సనాతన పన్నాగం. ఈ రెండింటి మధ్య ఆకాశానికి, అథ:పాతాళానికి ఉన్నంత అంతరం ఉన్నది. ఈ నేపథ్యంలోనే అమిత్ షా అసహనం లోంచి అహంకారపు వ్యాఖ్యలు బయటకొచ్చాయి. ఈ తరహా పెత్తందారీ పోకడలు భారత రాజ్యాంగపు స్ఫూర్తికి ప్రమాదకరం. కాబట్టి హోంమంత్రి అమిత్ షా బుకాయింపు పర్వాన్ని కట్టిపెట్టి, బేషరతుగా క్షమాపణలు చెప్పాలి. రాజ్యాంగబద్ధంగా ప్రాప్తించిన పదవి నుంచి తక్షణమే తప్పుకోవాలి.

# ఘాటైన విమర్శలు, తోపులాటలు, గాయాలు..

# చరిత్రలో నిలిచిపోనున్న శీతాకాల పార్లమెంటు సమావేశాలు

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు అలా ముగిశాయి. విపక్షాల ఆందోళనలతో నెల రోజులు ఉభయసభలు అట్టుడికాయి. కానీ నెల రోజులంతా ఒక ఎత్తైతే.. గురువారం జరిగిన తంతు మరో ఎత్తు. 16 బిల్లులు ప్రవేశపెట్టాలని కేంద్రం భావించింది. ఓవైపు రాజ్యాంగంపై పదునైన ప్రసంగాలు.. అదానీ వ్యవహారంపై ఘాటైన విమర్శలు.. మధ్యలో తోపులాటలు.. గాయాలు.. ఇలా సాగిన వింటర్ సెషన్స్ ఎట్టకేలకు ముగిసింది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు అనూహ్య ఘటనలకు వేదికయ్యాయి. దాదాపు నెల రోజులపాటు జరిగిన సమావేశాల్లో పలు అంశాలపై అధికార విపక్షాల మధ్య తీవ్ర సంవాదం నడిచింది. ఆందోళనల పర్వం కొనసాగింది. పదునైన సంభాషణలకు వేదికైంది. చివరి రోజైన శుక్రవారం కూడా ఉభయ సభల్లో గందరగోళ పరిస్థితులే కనిపించాయి. అంబేద్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ రాజ్యసభలో కాంగ్రెస్ ఎంపీలు నినాదాలు చేశారు. ఇటు లోక్‌సభలోనూ ఇదే పరిస్థితి కనిపించడంతో%ొ%పార్లమెంటు గౌరవాన్ని, సభలో శాంతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్క సభ్యుడిపైనా ఉందని సభ్యులను శాంతపరిచే ప్రయత్నం చేశారు స్పీకర్ ఓంబిర్లా. సభలో జాతీయ గీతాలాపన పూర్తయిన వెంటనే సభను వాయిదా వేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. ఇటు రాజ్యసభలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీజేపీసీకి పంపేందుకు ఆమోదముద్ర పడింది. నవంబర్ 15 నుంచి ప్రారంభమైన శీతాకాల సమావేశాల్లో అనేక కీలకపరిణామాలు చోటు చేసుకున్నాయి. అదానీ వ్యవహారంపై విపక్షసభ్యుల ఆందోళనలతో సభ అట్టుడుకుంది. దాదాపు 14రోజుల పాటు అదానీ వ్యవహారంపైనే రచ్చ జరిగింది. దీంతో ఉభయసభల విలువైన సమయం వాయిదాలకే సరిపోయింది. ఇక పార్లమెంట్ చరిత్రలో తొలిసారి రాజ్యసభ ఛైర్మన్ పై విపక్షాలు అవిశ్వాస తీర్మాన నోటీస్ ఇచ్చాయి. ఛైర్మన్ జగదీప్ ధన్‌కడ్‌పై విపక్షాల గొంతును నొక్కేస్తున్నారని ఆరోపిస్తూ..ఇండి కూటమి నో కాన్ఫిడెన్స్ మోషన్ ఇచ్చింది. అయితే నో కాన్ఫిడెన్స్ మోషన్‌కు మూవ్ అయ్యేందుకు తగినంత సమయం లేకపోవడం, డాక్యుమెంట్ లోపాలతో సహా విధానపరమైన సమస్యల కారణంగా నో కాన్ఫిడెన్స్ మోషన్ తిరస్కరించబడింది. ఇక అదానీ గ్రూప్ లంచం ఆంరోపణలపై విపక్షాలు విరుచుకుపడుతుంటే.. రివర్స్‌లో సోరోస్ గాంధీ బంధం గురించి ఏమంటారంటూ అధికార పక్షం ఎదురుదాడికి దిగింది. ఇలా అధికార విపక్షాల ఆందోళనలతో ప్రతిరోజూ ఉభయసభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొనేవి. అయితే రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75ఏళ్లు అవుతున్న సందర్భంగా పార్లమెంట్ లో రెండురోజుల పాటు చర్చ జరిగింది. ఈ రెండ్రోజులు సభ్యులు పూర్తిగా హాజరై రాజ్యాంగంపై తమ అభిప్రాయాలతో పాటు పదునైన ప్రసంగాలు చేశారు. రాజ్యాంగ చర్చలోఅధికార విపక్షాల పరస్పర ఆరోపణలతో సభ వేడెక్కింది. ఇక ఎంతో ఉత్కంఠ రేపిన జమిలీ బిల్లును సభముందుకు తీసుకొచ్చింది మోదీ సర్కార్. దీనిపై విపక్షాలు తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసినా కేంద్రం వెనక్కి తగ్గలేదు. బిల్లును క్షుణ్ణంగా పరిశీలించేందుకు పరిశీలించేందుకు ఓటింగ్ ద్వారా జేపీసీకి పంపేందుకు ఆమోదముద్ర పడింది. ఇక అంబేద్కర్‌పై అమిత్‌షా రాజ్యసభలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. అంబేద్కర్‌ను అమిత్‌షా అవమానించారంటూ విపక్షాలు దేశవ్యాప్తంగా నిరసనప్రదర్శనలకు పిలుపునిచ్చింది. అమిత్‌షా రాజీనామా చేయాలని.,.జాతికి క్షమాపణ చెప్పాలంటూ విఫక్షాలు భారీ స్థాయిలో ఆందోళనలు చేపట్టాయి. అయితే తాను అంబేద్కర్‌ను అవమానించలేదని కేంద్రమంత్రి అమిత్‌షా వివరణ ఇచ్చారు.అమిత్‌షా వివరణ ఇచ్చినా విపక్షాలు మాత్రం శాంతించలేదు. ఈనెలరోజుల పాటు జరిగన ఆందోళనలు ఓ ఎత్తైతే%ొ%గురువారం జరిగిన ఆందోళనలు మరోఎత్తు. అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్



చేస్తూ ప్రతిపక్ష ఇండి కూటమి ఎంపీలు బ్లూకలర్ దుస్తులు, కండువాలతో ఆందోళనకు దిగారు. అంబేద్కర్ ప్లకార్డులు పట్టుకుని అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ, ప్రియాంక, ఇతర ఎంపీలు పార్లమెంటు ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లి ఆందోళన చేశారు. జై భీమ్ నినాదాలు చేశారు. మరోవైపు, బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ఎంపీలు సైతం ప్లకార్డులు పట్టుకుని బాబా సాహెబ్‌ను అవమానించిన కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని నిరసనకు దిగింది.ఇలా పోటాపోటీ ఆందోళనలతో పార్లమెంటు ఆవరణలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. పార్లమెంటు మకరద్వారం వద్ద గోడపైకి ఎక్కి విపక్ష సభ్యులు నిరసన తెలిపారు. ఈసందర్భంలోనే అధికార విపక్షాలు ఎదురుపడడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. సభ్యుల మధ్య ఒక్కసారిగా తోపులాట చోటు చేసుకుంది. ఈతోపులాటలో ఒడిశా బీజేపీ ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి తలకు గాయమైంది. రాహుల్ గాంధీ నెట్టడంతోనే తాను పడ్డానని సారంగి తెలిపారు. మెట్ల వద్ద నిల్చొని ఉండగా.. రాహుల్ గాంధీ ఓ ఎంపీని నెట్టేశారు. ఆయన వచ్చి తనపై పడటంతో కిందపడి గాయపడ్డానని సారంగి తెలిపారు. ఈ తోపులాటలో మరో ఎంపీ ముకేశ్ రాజ్‌పుత్‌కూ గాయాలయ్యాయి. వెంటనే సారంగితోపాటు ముకేశ్‌నూ ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఇద్దరు ఎంపీలు ఆసుపత్రిలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారు. మరోవైపు బీజేపీ ఎంపీల ఆరోపణలను రాహుల్ గాంధీ, ఖర్గే తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ లోపలికి వెళ్లనీయకుండా బీజేపీ ఎంపీలు తమను అడ్డగించారని..కర్రలతో తమను బెదిరించేందుకు ప్రయత్నించారని రాహుల్ ఆరోపించారు. ఇటు బీజేపీ ఎంపీలు కూడా కాంగ్రెస్ తీరుపై తీవ్ర ఆరోపణలతో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా పార్లమెంట్‌లో రాహుల్ ఓ గూండాలా ప్రవర్తించారని%ొ%మహిళా ఎంపీలపైనా ఆయన దురుసుగా ప్రవర్తించినట్లు బీజేపీ మహిళా ఎంపీలు ఆరోపించారు. మేము శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సమయంలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ మావైపు దూసుకొచ్చారు. మాకు అతి దగ్గరగా వచ్చి నినాదాలు చేయడం మొదలుపెట్టాడు. మమ్మల్ని బెదిరిస్తున్నట్టుగా అతని వ్యవహరించిన తీరు మాకు చాలా ఇబ్బంది కలిగించింది. ముఖ్యంగా మహిళా ఎంపీల దగ్గర రాహుల్ ప్రవర్తించిన తీరు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదు. ఓ ఎంపీ..తోటి సభ్యుల పట్ల గౌరవంగా ఉండాలి. ఈరోజు ఇలా జరగడం చాలా బాధాకరంగా ఉంది. అందుకే ఈవిషయంపై రాజ్యసభ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేశామని బీజేపీ ఎంపీలు తెలిపారు.నాగాలాండ్ ఎంపీ ఫాంగ్నాన్ చివరిరోజు రాజ్యసభలో కన్నీరు పెట్టుకుని రాహుల్ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఓ మహిళా సభ్యురాలి పట్ల అభ్యంతరంగా ప్రవర్తించడం దారుణమంటూ ఆవేదన వ్యక్తం చేయడంతో రాజ్యసభ ఛైర్మన్ ఆమెను సముదాయిస్తూ..జరిగిన ఘటనను పరిశీన లో ఉందని తెలిపారు. మరోవైపు చివరిరోజు కూడా కాంగ్రెస్ ఆందోళనలు కొనసాగాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం విపక్ష సభ్యులు విజయ్ చౌక్ నుండి పార్లమెంటుకు పాదయాత్ర చేశారు. అయితే పార్లమెంట్ ప్రాంగణంలోనే పోటాపోటీ నిరసనలు చేపట్టడమే కాకుండా ఒకర్నొకరు గాయాలు చేసుకునే రీతిలో ఎంపీలు ఘర్షణకు దిగడం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది.దేశ అత్యున్నత చట్ట సభ అయిన పార్లమెంట్ ప్రాంగణంలో హుందాగా ఉండాల్సిన ఎంపీలు ఇలా పరస్పరం తోసుకుని గాయాలపాలవ్వడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. దీనిపై సీరియస్ అయిన లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై పార్లమెంట్ గేట్ వద్ద ఎలాంటి నిరసనలు చేయకుండా నిషేధాజ్ఞలు జారీ చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎంపీలను హెచ్చరించారు లోక్‌సభ స్పీకర్

# ఇక పై నో బెనిఫిట్ షోస్.. అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్ ఫైర్


పుష్ప టు బెనిఫిట్ షో సందర్భంగా డిసెంబర్ 4న సంధ్యా థియేటర్ తొక్కిసలాటలో చనిపోయిన రేవతి ఘటన పై సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా స్పందించారు. ఘటనపై ముఖ్యమంత్రిని వివరణ కోరగా అసలు సంధ్య థియేటర్ ఘటనలో ఏం జరిగిందో పూసకొచ్చినట్టుగా వివరించారు. దాంతో పాటుగానే సినిమా ఇండస్ట్రీ పెద్దలపై కూడా సీఎం కామెంట్ చేశాడు. సినిమా రంగ అభివృద్ధికి ప్రోత్సాహం చేస్తాం అంటూనే ..ప్రజల ప్రాణాలతో చెలగాడితే ఎట్టి పరిస్థితుల్లో సీఎం కుర్చీలో కూర్చున్నంతవరకు ఒప్పుకునేది లేదంటూ సినిమా ఇండస్ట్రీకి స్ట్రీట్ వార్నింగ్ ఇచ్చారు సీఎం రేవంత్. ఆ వెంటనే సినీ నటుగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో టికెట్ల రేట్ల పెంపులను బెనిఫిట్ షో లను బ్యాన్ చేస్తున్నట్టుగా ప్రకటించారు. అయితే ప్రభుత్వ ఈ నిర్ణయం పై ఎంఐఎం నేత అక్బరుద్దీన్ ఓవైసీ మద్దతు తెలపడం విశేషం. సంధ్య థియేటర్ లోపలికి వెళ్లేందుకు, బయటకు వచ్చేందుకు ఒకే దారి ఉండటంతో సెలెబ్రిటీ వస్తే ఇబ్బందులు తలెత్తుతాయని పోలీసులు అనుమతి ఇవ్వలేదు%ొ%అనుమతి ఇవ్వకపోయినా పుష్ప సినిమా హీరో థియేటర్ కు వెళ్లారు%ొ%అతను కేవలం థియేటర్ కు వెళ్లి సినిమా చూసి వెళ్ళిపోతే అభ్యంతరం ఉండేది కాదు%ొ%కానీ థియేటర్ కు వెళ్ళేటప్పుడు రోడ్డుపై కారు రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేసుకుంటూ వెళ్లారు.. దీంతో పక్కన ఉన్న అన్ని థియేటర్ల నుంచి ఒక్కసారిగా పబ్లిక్ సంధ్య థియేటర్ వైపు రావడంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. ఈ ఘటనలో తల్లి రేవతి చనిపోయింది. ఆమె కొడుకు



కోమాలోకి వెళ్ళాడు. అంత తొక్కిసలాటలో కూడా ఆ తల్లి కొడుకు చేయి విడిచిపెట్టలేదు.. బిడ్డపై తల్లి ప్రేమ అలాంటిది. కొడుకు చేయి పట్టుకుని ఆ తల్లి చనిపోయింది.. హీరో థియేటర్ లోపల ఉండటం వల్ల లోపల కూడా తొక్కిసలాట జరిగింది. ఈ విషయాన్ని హీరోకు ఏసీపీ చెప్పినా.. శాంతి భద్రతలు చేయి దాటే ప్రమాదం ఉందని చెప్పినా హీరో వినలేదు. బయటకు వెళ్లడానికి హీరో ఒప్పుకోలేదని సిటీ కమిషనర్ చెప్పారు. దీంతో డీసీపీ వెళ్లి అక్కడ నుంచి కదలకపోతే అరెస్టు చేస్తామని హెచ్చరించి హీరోను కారు ఎక్కించారు.. అయినా వెళ్ళేటప్పుడు కూడా కార్ రూఫ్ టాప్ ఓపెన్ చేసి రోడ్ షో చేస్తూ వెళ్లారు. ఈ నేపథ్యంలో హీరోపై , యాజమాన్యం పై పోలీసులు కేసు పెట్టారు.. బాధ్యత రహితంగా సమాధానాలు ఇవ్వడం వల్లే పోలీసులు వారి విధి నిర్వహించారు.. ఈ ఘటనపై కొన్ని రాజకీయ పార్టీలు పైశాచికత్వం ప్రదర్శించాయి. తన కొడుకు ఆ హీరో అభిమాని అని కొడుకు కోసం ఒక్కో టికెట్ రూ. 3వేల చొప్పున రూ. 12వేలు పెట్టి ఆ కుటుంబం సినిమా టికెట్లు కొన్నారు. థియేటర్ లో ఒక తల్లి చనిపోతే ఆ కుటుంబాన్ని, ఆ పిల్లవాన్ని హీరో పరామర్శించలేదు. అలాంటి మానవత్వం లేని వాళ్ళను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్తే పదేళ్లు మంత్రులుగా పని చేసిన వాళ్లు కూడా ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. చావుకు కారణమైన వారిని పోలీస్ స్టేషన్ కు పిలిస్తే.. తప్పు పట్టి ప్రభుత్వాన్ని బదనాం చేయాలని ఎంతో నీచమైన భాష వాడారు.. సినీ పరిశ్రమను ప్రోత్సహించాలని భావించి మా ప్రభుత్వం ప్రత్యేక షోలకు అనుమతి ఇచ్చింది. ప్రాణాలు బలి తీసుకుంటే వాళ్లను ఏమీ అనొద్దు అంటే ఇదేం న్యాయం.. సినీ,సిరాజకీయ ప్రముఖులకు ప్రత్యేక చట్టం ఏమైనా చేస్తారా..? అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగానికి లోబడే మా ప్రభుత్వం నడుచుకుంటోంది. జైలుకు వెళ్లి వచ్చిన హీరో ఇంటికి క్యూ కట్టిన సినీ ప్రముఖుల్లో.. బాధిత కుటుంబాన్ని ఒక్కరైనా కలిసారా..? సినీ ఇండస్ట్రీలో ఉన్న ప్రముఖులు ఏం కోరుకుంటున్నరో తెలియడం లేదు.. వ్యాపారాలు చేసుకోండి%ొ% కానీ ప్రాణాలతో చేలాగాటమాడటానికి మేం ఒప్పుకోము. మేం అధికారంలో ఉన్నంత కాలం అలాంటి ఆటలు సాగవు..

# కాళేశ్వరం విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి..!

తెలంగాణ రాష్ట్రంలో లక్ష ఎకరాలకు నీరు అందించడమే లక్ష్యమంటూ గత ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష కోట్ల రూపాయలతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారు. లక్ష ఎకరాలకు ఏమో కానీ.. కనీసం ఒక్క ఎకరానికి సైతం ప్రాజెక్టు నీరందించలేక చతికిలపడింది. గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రాజెక్టు పిల్లర్స్ కుంగిపోవడం కలకలం రేపింది. / ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రత్యేక దృష్టి సారించింది. అందులోని లోపాలను గుర్తించి విచారణకు ఆదేశించింది. ఈ మేరకు రిటైర్డ్ జడ్జితో కమిషన్‌ను ఏర్పాటుచేసింది. దీంతో గత కొన్ని నెలలుగా కమిషన్ విచారణ కొనసాగిస్తోంది. అప్పటి ప్రభుత్వంలోని నీటి పారుదల శాఖ అధికారులను, ఐఏఎస్‌లను విచారించింది. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను ఆరా తీసింది. ఒక పొలిటికల్ లీడర్లను మినహాయిస్తే అప్పటి ప్రభుత్వంలో




భాగస్వాములుగా అందరు అధికారులను విచారిస్తూ వస్తోంది. ఈఎన్సీతో సహా సీఈ తదితర చీఫ్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను ఎంక్వయిరీ చేసింది. ఇదే క్రమంలో కేంద్ర జలశక్తి శాఖ సలహాదారుడు వెదిరె శ్రీరామ్ కమిషన్ పీసీ ఘోష్ ఎదుట మరోసారి విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సంచలన విషయాలను వెల్లడించారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకం డిజైన్లకు కేంద్ర జలవనరుల సంఘం (సీడబ్ల్యూసీ) ఆమోదం లేదని వెల్లడించారు. ఏ ప్రాజెక్టు నిర్మించాలన్నా ముందుగా సరైన ఇన్వెస్టిగేషన్లు జరగాలని, ఆ ఫలితాల ఆధారంగానే డిజైన్లు చేసి నిర్మాణం జరగాల్సి ఉందని తెలిపారు. కానీ.. కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో ఇవేమీ జరగలేదని చెప్పారు. కాళేశ్వరం అనుమతుల కోసం కేంద్ర జలవనరుల సంఘానికి సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ రాసిన లేఖను సాక్ష్యంగా గతంలో శ్రీరామ్ సమర్పించారు. ఆ లేఖలో భారీగా వ్యత్యాసాలు ఉన్నట్లు కమిషన్ గుర్తించింది. దాంతో శ్రీరామ్‌ను విచారణకు పిలిచింది. ఏ అధికారంలో అధికారిక పత్రాలను సంపాదించారని ప్రశ్నించగా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాల్లో భాగంగా సంపాదించినట్లు వెల్లడించారు. అవన్నీ పబ్లిక్ డాక్యుమెంట్లే అంటూ ఆన్సర్ ఇచ్చారు. డిజైన్లకు అవసరమైన వివరాలను అప్పటి ప్రభుత్వం సీడీఓకు ఇవ్వలేదని చెప్పారు. వెదిరె శ్రీరామ్ ఇంకా చెప్పారంటే.. నిర్మాణం తరువాత ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ పనులు జరగలేదని తెలిపారు. 2019లో వరదలు తగ్గుముఖం పట్టిన తరువాత మేడిగడ్డ బ్యారేజీ దిగువ భాగంలో సీసీ బ్లాకులు చెల్లాచెదురైనట్లు గుర్తించామన్నారు. వాటిని అప్పుడే సరిచేయాల్సి ఉండగా.. అలా చేయలేదని తెలిపారు. ఈ విషయమై నిర్మాణ సంస్థ, అధికారుల మధ్య చర్చలు జరిగినా పనులు చేపట్టలేదని చెప్పారు. జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ నివేదిక ప్రకారం మూడు బ్యారేజీల్లోనూ ఓఅండ్ఎం నిధులు వెచ్చించిన దాఖలాలు లేవని, పునాదుల నుంచి ఇసుకంతా జారి మేడిగడ్డ కుంగిందన్నారు. అన్నారం, సుందిళ్లలో సీపేజీలు ఏర్పడినట్లు తెలిపారు. ప్రతిపాదిత ప్రదేశాలకు 2.2 కిలోమీటర్ల దూరంలో సుందిళ్ల, 5.4 కిలోమీటర్ల దూరంలో అన్నారం బ్యారేజీని నిర్మించినట్లు పేర్కొన్నారు. పరీక్షలు ఒకచోట జరిగితే.. బ్యారేజీలు మరోచోట జరిగాయన్నారు. తుమ్మిడిహెట్టి వద్ద 165 టీఎంసీల నీటి లభ్యత సీడబ్ల్యూసీ చెప్పినా అప్పటి సీఎం నిర్ణయం మేరకే తుమ్మడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణం చేపట్టలేదని తెలిపారు. డీపీఆర్‌ను సీడబ్ల్యూసీ ఆమోదించడానికి ముందే బ్యారేజీల నిర్మాణం ప్రారంభించినట్లు శ్రీరామ్ తెలిపారు. రుణ సమీకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేసినట్లు కనిపించిందని శ్రీరామ్ తెలిపారు. కార్పొరేట్ బ్యాంకుల నుంచి అధిక వడ్డీలకు రుణం తీసుకున్నారని.. కానీ ప్రాజెక్టు నుంచి వస్తున్న లాభాలు మాత్రం శూన్యం అని తెలిపారు. తాను జలశక్తి సలహాదారుగా పనిచేస్తున్నానని, కాళేశ్వరానికి సంబంధించిన పలు మీటింగ్సులో పాల్గొన్నానని, ఆ హోదాలోనే సీడబ్ల్యూసీ నుంచి లేఖ తీసుకున్నానని తెలిపారు. శ్రీరామ్‌తోపాటే ఎమ్మెల్సీ కోదండరామ్‌ను సైతం కమిషన్ విచారించింది. అఫిడవిట్ దాఖలు చేసే విధానం ఇదేనా అని ఆగ్రహం వ్యక్తం చేసింది. తొందరపాటుతో కాళేశ్వరం కట్టారని, ఇది తెలంగాణ గుదిబండగా మారిందని కోదండరామ్ తెలిపారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణంలో తన పాత్ర లేదని, కొంత కాలం మాత్రమే నీటిపారుల శాఖ బాధ్యతలు చూశానని రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ వెల్లడించారు.




# స్పోర్ట్స్ న్యూస్

## భారత్-పాకిస్థాన్ బార్డర్‌లో స్టేడియం.. గట్టి స్కెచ్చే..

: నగరాలు లేదా పట్టణాల్లో క్రికెట్ స్టేడియాలు నిర్మించడం సాధారణమే. గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ఎంకరేజ్ చేసేందుకు స్టేడియాలు నిర్మించిన దాఖలాలు కూడా ఉన్నాయి. కానీ ఏకంగా బోర్డర్ దగ్గర స్టేడియం కట్టడాన్ని ఊహించగలమా? నగరాలు లేదా పట్టణాల్లో క్రికెట్ స్టేడియాలు నిర్మించడం సాధారణమే. గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ఎంకరేజ్ చేసేందుకు స్టేడియాలు నిర్మించిన దాఖలాలు కూడా ఉన్నాయి. అయితే సరిహద్దుల వద్ద స్టేడియం కట్టడాన్ని ఊహించగలరా? కానీ ఇది జరిగినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. అది కూడా పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే భారత్-పాకిస్థాన్ మధ్య అంటే నమ్మడం అసాధ్యమే. అసలు ఊహించడానికే వింతగా ఉన్న ఈ ఆలోచన ఎలా పుట్టింది? ఈ స్కెచ్ వేస్తున్నది ఎవరు? అనేది ఇప్పుడు చూద్దాం..

స్టేడియం కట్టాల్సిందే..!

భారత్-పాకిస్థాన్ బార్డర్‌లో స్టేడియం నిర్మించాల్సిందేనని పాక్ బ్యాటర్ అహ్మద్ షెహజాద్ అంటున్నాడు. ఇప్పటికే ఓ పాడ్‌కాస్ట్‌లో ఈ విషయం చెప్పానని.. మరోసారి గుర్తుచేస్తున్నానని తెలిపాడు. ఇందులో ఒక గేట్ భారత్ వైపు, మరోది పాకిస్థాన్ వైపు ఉండాలని సూచించాడు. ఇరు జట్ల ఆటగాళ్లు ఒక్కో ద్వారం ద్వారా స్టేడియంలోకి ప్రవేశించి మ్యాచ్ ఆడాలన్నాడు. అయితే దీనికి కూడా బీసీసీఐ, భారత ప్రభుత్వం అంగీకరించవంటూ సీరియస్ అయ్యాడు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం పాక్‌కు టీమిండియాను పంపేందుకు బీసీసీఐ నిరాకరించడం, భారత్ మ్యాచుల్ని హైబ్రిడ్ పద్ధతిలో నిర్వహించాలని ఐసీసీ ప్రకటించిన నేపథ్యంలో షెహజాద్ పైవ్యాఖ్యలు చేశాడు.

గోల్డెన్ ఛాన్స్ మిస్!

టీమిండియా మ్యాచుల్ని నిర్వహించే గోల్డెన్ ఛాన్స్ పాకిస్థాన్‌కు లభించిందని.. కానీ ఇప్పుడు అది మిస్ అయిందన్నాడు షెహజాద్. ఛాంపియన్స్ ట్రోఫీ పాక్‌లో నిర్వహించాలనేది మూడేళ్ల కింద డిసైడ్ అయిందని.. దీనికి అన్ని క్రికెట్ బోర్డులు ఒప్పుకున్నాయని తెలిపాడు. కానీ ఇప్పుడు ఐసీసీ యూటర్న్ తీసుకుందని ఫైర్ అయ్యాడు పాక్ క్రికెటర్. ఇక మీదట భారత జట్టు పాక్‌కు రాబోదని.. అది తేలిపోయిందన్నాడు. పీసీబీ బంగారం లాంటి అవకాశాన్ని చేజార్చుకుందన్నాడు షెహజాద్. ఐసీసీ టోర్నీ కోసమే రాని జట్టు.. ఇంక సాధారణ టోర్నీల కోసం ఇక్కడికి విచ్చేస్తుందనేది అత్యాశే అవుతుందన్నాడు. ఆ విషయాన్ని ఇంక అందరూ మర్చిపోవాలని సూచించాడు. పాక్‌లో దాయాది జట్ల మధ్య మ్యాచ్ జరిగి ఉంటే అదిరిపోయేదని.. కానీ ఇక అది సాధ్యం కాదని తేలిపోయిందన్నాడు షెహజాద్.

## అదరగొట్టిన సాత్విక్ - చిరాగ్ శెట్టి..

# ఫైనల్స్ దూసుకెళ్లిన జోడీ

ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ సూపర్ 750 టోర్నీ పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో భారత జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకి రెడ్డి-చిరాగ్ శెట్టి ఫైనల్స్ దూసుకెళ్లి అదరగొట్టారు. మరోవైపు లక్ష్య సేన్ మాత్రం నిరాశ పరిచారు. ఫ్రెంచ్ ఓపెన్ బ్యాడ్మింటన్ సూపర్ 750 టోర్నీ పురుషుల డబుల్స్ సెమీఫైనల్లో భారత జోడీ సాత్విక్‌సాయిరాజ్ రాంకి రెడ్డి -చిరాగ్ శెట్టి ఫైనల్స్ దూసుకెళ్లి అదరగొట్టారు. ఈ క్రమంలో పారిస్‌లో జరిగిన మ్యాచులో కొరియాకు చెందిన కాంగ్-మిన్-హ్యూక్, సియో-సెయుంగ్-జే జంటపై 21-13, 21-16 తేడాతో విజయం సాధించారు. అయితే ఈ ఏడాదిలో వీరిద్దరికి ఇది వరుసగా మూడో ఫైనల్ కాగా ఈ టోర్నీలో ఇది మూడోసారి కావడం విశేషం. దీంతో ఈ జోడీ తమ పతకాలను ఖాయం చేసుకున్నారు. మరోవైపు ఈ టోర్నీ పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో భారత ఆటగాడు లక్ష్య సేన్ థాయ్‌లాండ్‌కు చెందిన కున్లావుట్ వితిద్సర్న్ చేతిలో ఓడిపోయాడు. గంటా 18 నిమిషాల వ్యవధిపాటు కొనసాగిన మ్యాచులో 20-22, 21-13, 21-11 తేడాతో లక్ష్య సేన్ ఓటమి చెందాడు.




# మెల్‌బోర్న్‌లో నీతో ఉంటా..

క్రికెటర్లుగా అశ్విన్, కోహ్లీలది 14 ఏళ్ల అనుబంధం. అందుకేనేమో రెండురోజుల కిందట అశ్విన్ హఠాత్తుగా ఆటకు వీడ్కోలు చెప్పడంతో విరాట్ ఎంతో ఉద్వేగానికి లోనయ్యాడు. 'నీతో ఆడిన సంవత్సరాలు నేను ఎంతో ఆస్వాదించా' అని ఆ సందర్భంగా కోహ్లీ ఎక్స్‌లో పేర్కొన్నాడు.




### కోహ్లీతో అశ్విన్

చెన్నై: క్రికెటర్లుగా అశ్విన్, కోహ్లీలది 14 ఏళ్ల అనుబంధం. అందుకేనేమో రెండురోజుల కిందట అశ్విన్ హఠాత్తుగా ఆటకు వీడ్కోలు చెప్పడంతో విరాట్ ఎంతో ఉద్వేగానికి లోనయ్యాడు. 'నీతో ఆడిన సంవత్సరాలు నేను ఎంతో ఆస్వాదించా' అని ఆ సందర్భంగా కోహ్లీ ఎక్స్‌లో పేర్కొన్నాడు. ఇక..రిటైర్మెంట్ నిర్ణయం ప్రకటించిన వెంటనే అశ్విన్ స్వస్థలం చెన్నై వచ్చేసిన సంగతి తెలిసిందే. తాజాగా..శుక్రవారం విరాట్ స్పందనకు అశ్విన్ బదులిస్తూ 'మెల్‌బోర్న్‌లో నీతో ఉంటా' అని ఎక్స్‌లో పోస్ట్ చేశాడు. అయితే ఈనెల 26 నుంచి జరిగే బాక్సింగ్ డే టెస్ట్‌కు వ్యాఖ్యాతగా అశ్విన్ అక్కడకు వెళ్లనున్నాడా..అనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తంజేశారు. మరికొందరేమో.. 2022 టీ20 వరల్డ్ కప్‌లో మెల్‌బోర్న్‌లో పాకిస్థాన్‌పై భారత జట్టు సాధించిన అద్భుత విజయాన్ని తాజా పోస్ట్‌లో అశ్విన్ గుర్తు చేశాడంటున్నారు. ఆ మ్యాచ్‌లో 160 పరుగుల లక్ష్య ఛేదనలో భారత్ చివరి బంతికి 2 పరుగులు చేయాల్సిన దశలో అశ్విన్ క్రీజ్‌లోకి వచ్చాడు. ఆ బంతిని పాక్ స్పిన్నర్ నవాజ్ వైడ్‌గా వేశాడు. తదుపరి బంతిని తెలివిగా ఫీల్డర్ మధ్యలోకి కొట్టిన అశ్విన్ మరో పరుగు తీయడంతో భారత్ గెలుపు ఖాయమైంది. ఆ మ్యాచ్‌లో కోహ్లీ (82 నాటౌట్) అర్ధసెంచరీతో సత్తా చాటాడు.



# ఆయుషి అదరహో

**టోర్నీలో అప్రతిహత విజయాలతో జోరు కొనసాగిస్తున్న భారత జట్టు అండర్-19 మహిళల టీ20 ఆసియా కప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. టీనేజ్ లెఫ్టామ్ స్పిన్నర్ ఆయుషి శుక్లా (4/10) తిప్పేసిన వేళ చివరి సూపర్-4 మ్యాచ్‌లో**

**ఫైనల్లో యువ భారత్ శ్రీలంకపై గెలుపు**

**బంగ్లాతో తుదిపోరు రేపు**

**అండర్-19 ఆసియా కప్**

సింగపూర్: టోర్నీలో అప్రతిహత విజయాలతో జోరు కొనసాగిస్తున్న భారత జట్టు అండర్-19 మహిళల టీ20 ఆసియా కప్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. టీనేజ్ లెఫ్టామ్ స్పిన్నర్ ఆయుషి శుక్లా (4/10) తిప్పేసిన వేళ చివరి సూపర్-4 మ్యాచ్‌లో భారత్ నాలుగు వికెట్లతో శ్రీలంకను చిత్తు చేసింది. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో..తొలుత శ్రీలంక 20 ఓవర్లలో 98/9 స్కోరే చేసింది. కెప్టెన్ మనుది ననయకర (33), సముదు నిసంసల (21) మాత్రమే రాణించారు. మరో స్పిన్నర్ పరునిక సిసోడియా 2 వికెట్లు పడగొట్టింది. స్వల్ప ఛేదనను భారత్ 14.5 ఓవర్లలో 102/6 స్కోరుతో ముగించింది. త్రిష (32), కమలిని (28) సత్తా చాటారు. ఆయుషి 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచింది. ఆదివారం జరిగే టైటిల్ పోరులో బంగ్లాదేశ్‌తో మన అమ్మాయిలు అమీతుమీ తేల్చుకోనున్నారు. స్పిన్‌కు విలవిల: టాస్ కోల్పోయి మొదట బ్యాటింగ్ చేసిన శ్రీలంక..ఆయుషి, పరునిక స్పిన్ బౌలింగ్‌కు ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఇద్దరు బ్యాటర్లే రెండంకెల స్కోరు చేశారు. శ్రీలంక ఓపెనర్లు సంజన (9), హన్సిక (2) కేవలం 12 బంతులే ఆడగలిగారు. ననయకర, నిసంసల ఐదో వికెట్‌కు చేసిన 22 పరుగులే లంక జట్టులో అత్యధిక భాగస్వామ్యం కావడం గమనార్హం. వీరిద్దరి చలువతో లంక మెరుగైన స్కోరుకు చేస్తుందనిపించింది. కానీ నిసంసల రనౌటవడంతో కథ మళ్లీ మొదటికి వచ్చింది. త్రిష మళ్లీ..: స్వల్ప ఛేదనలో భారత్‌కు శుభారంభం దక్కలేదు. ఓపెనర్ ఈశ్వరి (0) మూడో బంతికే రనౌటైంది. సనిక (4) కూడా విఫలమవడంతో భారత్ 5/2తో ఇక్కట్లలో పడింది. అయితే బంగ్లాతో గతమ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో అదరగొట్టిన తెలుగు బ్యాటర్ త్రిష, మరో ఓపెనర్ కమలినితో కలిసి పరిస్థితి చక్కదిద్దింది. ఈ జోడీ రెండో వికెట్‌కు 63రన్స్ జోడించడంతో భారత్ సులువుగా లక్ష్యాన్ని చేరింది. మరో సూపర్-4 పోరులో బంగ్లాదేశ్ 9 వికెట్లతో నేపాల్‌ను ఓడించింది. వర్షం వల్ల మ్యాచ్‌ను 11ఓవర్లకు కుదించారు. తొలుత నేపాల్ 11 ఓవర్లలో 54/8 స్కోరు చేసింది. అనంతరం బంగ్లా9.5 ఓవర్లలో 58/1 స్కోరు చేసి గెలిచింది.

### సంక్షిప్తస్కోర్లు

శ్రీలంక: 20 ఓవర్లలో 98/9 (మనుది 33, నిసంసల 21, ఆయుషి శుక్లా 4/10, పరునిక 2/27).

భారత్: 14.5 ఓవర్లలో 102/6 (త్రిష 32, కమలిని 28, మిథిల నాటౌట్ 17, ప్రబోద 3/16, షషిణి 2/18).



# రష్మిక.. కనీసం పెళ్లికి అయినా గంట టైమిస్తుందా?



‘పుష్ప 2 ది రూల్’ అద్భుత విజయాన్ని ఆస్వాధిస్తోంది రష్మిక మందన్న. ఈ సమయంలో తన వ్యక్తిగత కమిట్ మెంట్లను కూడా విడిచిపెట్టడం లేదు. తాజాగా తన బెస్ట్ ఫ్రెండ్ సంగీత్ కార్యక్రమానికి రష్మిక హాజరయ్యారు. సంగీత్ వేడుక కోసం గంటసేపు ప్రయాణించి కేవలం 15 నిమిషాలు మాత్రమే అక్కడ సమయం గడిపానని చెప్పారు. ప్రయాణ సమయాన్ని కూడా అక్కడ స్నేహితురాలి కోసం కేటాయించలేకపోయింది. వెంటనే తిరుగు ప్రయాణం అయ్యానని తెలిపింది. స్నేహితురాలి సంగీత్ కార్య క్రమం నుంచి ఫోటోలను కూడా రష్మిక షేర్ చేసారు. పొడవాటి కుర్తా, పైజామా, దుపట్టాతో ఆకర్షణీయమైన దుస్తుల్లో రష్మిక ఈ వేడుకకు హాజరయ్యారు. ప్రస్తుతం ఈవెంట్ కి సంబంధించిన ఓ మూడు ఫోటోలు అంతర్జాలంలో షేర్ చేయగా అవి వైరల్ గా మారాయి. “వరుస కమిట్‌మెంట్ల కారణంగా ఈ వేడుకలో ఎక్కువ సమయం గడపలేకపోయానని రష్మిక వెల్లడించారు. నా బెస్టీ శ్రావ్యవర్మ సంగీత్ కోసం.. గంట పాటు అటూ ఇటూ ప్రయాణించాను. కేవలం 15 నిమిషాలు మాత్రమే వేడుకలో ఉ న్నాను. కానీ తనను కలిసినందుకు గర్వంగా ఉంది” అని రష్మిక సోషల్ మీడియాలో రాసారు. మై హీరోయిన్ మూమెంట్... సరైన సమయానికి అసైన్‌మెంట్ కోసం చేరుకునే మోడల్స్, నటీనటులు ఎల్లపుడూ ఆకర్షిస్తారు. అనుకున్నది సాధించడానికి నేను నా జీవి తంలో నిజంగా చాలా కష్టపడ్డాను. నేను-కొంతవరకు-సాధించానని అనుకుంటున్నాను అని రష్మిక తెలిపింది. సరైన వ్యక్తు లతో కలిసి పని చేయడం కూడా ముఖ్యం. తెరవెనక పని చేసే సాంకేతిక నిపుణుల సాయంతోను ఇదంతా సాధ్యమైంది అని వెల్లడించింది.



# ఆదమరిచి కెమెరా ముందు ఉత్తమ నటి



జాతీయ ఉత్తమ నటిగా ఆమె సుప్రసిద్ధురాలు. కెరీర్‌లో ఎన్నో ఫైనెస్ట్ పెర్ఫామెన్సెస్‌తో ప్రజల హృదయాల్లో నిలిచారు. 53 వయసులోను బిజీ నటి. ఏజ్‌లెస్ బ్యూటీగా నేటితరంతో పోటీపడుతూ దూసుకెళుతోంది. సోషల్ మీడియాల్లోను ఫోటోషూట్లతో ఆకట్టుకుంటోంది. తాజాగా ఈ సీనియర్ నటి ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. అయితే కెమెరా ముందు మైమరిచి రెచ్చిపోయింది. చెప్పులు గిరాటేసి.. సోఫాలో ఆదమరిచి కెమెరాకు ఫోజులిచ్చింది. బ్లాక్ ఫ్రాక్ ధరించి కెమెరా ముందు రెచ్చిపోయిన ఈ బ్యూటీ ఎవరో పరిచయం అవసరం లేదు. నటి టబు రకరకాల భంగిమలతో ఫోజులివ్వగా, కెమెరా ఫ్లాష్‌లు మెరిసాయి. ప్రస్తుతం ఈ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. 53ఏళ్ల వెటరన్ నటి టబు తన కెరీర్ ఆద్యంతం ప్రయోగాత్మక పాత్రల్లో నటించి మెప్పించారు. ఇటీవల %-%క్రూ%-% చిత్రంలో ఎయిర్ హోస్టెస్ గా గ్లామరస్ పాత్రలో ఆకట్టుకున్న టబు, ఆంగ్ల వెబ్ సిరీస్ %-%డూన్: ప్రొఫెసీ%-%లో అద్భుత నటనతో అలరించారని ప్రశంసలు అందుకుంటున్నారు. నటిగా సుదీర్ఘమైన అనుభవాన్ని ఉపయోగించి %-%డూన్%-% చిత్రంలో నన్ పాత్రలో నటించిందని ప్రశంసలు కురుస్తున్నాయి. పరిపూర్ణమైన నటప్రతిభతో టబు తన పేరును ప్రపంచ పటంలో చిరస్థాయిగా నిలుపుకుందని తిభతో టబు తన పేరును ప్రపంచ పటంలో చిరస్థాయిగా నిలుపుకుంఅమెరికా ప్రజలు, ఎన్నారైలు ప్రశంసిస్తున్నారు. డూన్‌లో కీలక పాత్రధారి ఎమిలీ వాట్సన్ టబును ప్రశంసిస్తూ.. %-%నిజమైన నిధి%-% అని వ్యాఖ్యానించారు. %--%టబుతో కలిసి పనిచేయడం చాలా అందమైన అనుభవం. ఆమె నిజమైన నిధి.. చాలా అందమైన ఉదారమైన వ్యక్తి.. అద్భుతమైన నటి.. మేం కలిసి కొంత నాణ్యమైన సమయాన్ని గడిపాము%--% అని ఎమిలీ హిందూస్తాన్ టైమ్స్‌తో అన్నారు. తాము కలిసి విందు వినోదాల్లో మునిగి తేలామని కూడా తెలిపారు.



# కావ్య పాప గ్లామర్ ఫీస్ట్

గంగోత్రి, బాలు సినిమాలలో చైల్డ్ యాక్టర్ గా నటించిన కావ్య కళ్యాణ్ రామ్ ను అంత ఈజీగా ఎవరూ మర్చిపోరు. ఈ పిల్లి కళ్ళ పాప ‘మసూద’ సినిమాతో హీరోయిన్ గా మారింది. మొదటి చిత్రంతోనే సక్సెస్ అందుతుంది. తర్వాత ‘బలగం’ మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ దక్కింది. ఈ రెండు సినిమాలు ఆమెకు టాలీవుడ్ లో మంచి క్రేజ్ తీసుకొచ్చాయి. తర్వాత శ్రీ సింహకు జోడీ ‘ఉస్తాద్’ సినిమాలో ఈ బ్యూటీ నటించింది. అయితే ఈ చిత్రం చెప్పుకోదగ్గ స్థాయిలో సక్సెస్ కాలేదు. ఈ మూవీ తర్వాత ఇప్పటివరకు కావ్య కళ్యాణ్ రామ్ కొత్త చిత్రం అయితే రాలేదు. కానీ సోషల్ మీడియాలో ఆమె చాలా యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఇన్ స్టాగ్రామ్ లో తన అప్డేట్స్ షేర్ చేస్తూ ఉంటుంది. అలాగే అప్పుడప్పుడు గ్లామర్ ఫోటోలతో ఎట్రాక్ట్ చేస్తోంది. ఈ అమ్మడు ఫోటోలకు సోషల్ మీడియాలో మంచి క్రేజ్ ఉంది. అందుకే ఎలాంటి ఫోటోలు పెట్టిన వైరల్ అవుతూ ఉంటాయి. ఇదిలా ఉంటే తాజాగా ఈ బ్యూటీ వైట్ కలర్ గౌన్ లో అదిరిపోయే లుక్స్ తో గ్లామర్ ఫోటోలని షేర్ చేసింది. ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ లుక్స్ లో కావ్య కళ్యాణ్ రామ్ మెస్మరైజ్ చేస్తోందనే మాట వినిపిస్తోంది. తన అందానికి కాస్త గ్లామర్ టచ్ ఇస్తూ కుర్రాళ్ళకి విజువల్ ఫీస్ట్ అందిస్తోందని కామెంట్స్ వస్తున్నాయి. ఈ ఫోటోలు పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఆమె అందాన్ని వర్ణిస్తూ ఎమోజీలు పెడుతున్నారు. తెలుగు అమ్మాయిలను తెలుగు సినిమాల్లో హీరోయిన్స్ గా ఎంకరేజ్ చేయడం లేదనే మాట చాలా కాలంగా వినిపిస్తోంది. కావ్య కళ్యాణ్ రామ్ లాంటి హీరోయిన్స్ కి సరైన అవకాశాలు ఇస్తే స్టార్ హీరోయిన్ గా సత్తా చాటే అందం ఆమెకు ఉందని ఫ్యాన్స్ అంటున్నారు. ఈ స్థాయిలో గ్లామర్ ఫోటోలను చూసిన తర్వాత ఎవరైన సరే కావ్యకి పిలిచి మరి అవకాశాలు ఇస్తారనే కామెంట్స్ చేస్తున్నారు.

# రకుల్ బంగారు ధగధగలు

సౌత్ ని విడిచిపెట్టి బాలీవుడ్‌కి వెళ్లిపోయింది రకుల్ ప్రీత్ సింగ్. అక్కడ బాలీవుడ్ నటుడు, నిర్మాత జాకీ భగ్నానీని పెళ్లాడిన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత రకుల్ కెరీర్ మరింత స్లో అయింది. ప్రస్తుతం దే దే ప్యార్ దే సీక్వెల్, భారతీయుడు 3 సినిమాలు మినహా కొత్త సినిమాకి సంతకం చేసిందే లేదు. అయితే సోషల్ మీడియాల వేదికగా రకుల్ తన అభిమానులకు టచ్ లో ఉంది. నిరంతరం ఫోటోషూట్లను షేర్ చేస్తూ ఫ్యాన్స్ ని యంగేజ్ చేస్తోంది. తాజాగా - ది పీకాక్ - మ్యాగజైన్ కవర్ ఫోటోషూట్‌తో అభిమానుల ముందుకు వచ్చింది. ఈ ఫోటోషూట్ లో రకుల్ బంగారు ధగధగలతో తళతళలాడింది. ఎంపిక చేసుకున్న పరికిణీ... వీ షేప్ బ్లౌజ్ కటింగ్ తనలోని ఆకర్షణను మరింత పెంచింది. ముఖ్యంగా గోల్డ్ ఛమ్కీలతో డిజైనర్ లుక్ ఎంతో స్పెషల్ గా కనిపిస్తోంది. ఎంపిక చేసుకున్న ప్రత్యేక డిజైనర్ లుక్ కి తగ్గట్టే మెడలో భారీతనం నిండిన ఆభరణాన్ని ధరించింది.



ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతోంది. ది పీకాక్ తో చిట్ చాట్ లో రకుల్ కొన్ని ఆసక్తికర విషయాలను తెలిపింది. తాను చిన్నప్పటి నుంచి బాలీవుడ్ సినిమాలు చూస్తూ పెరిగానని.. షారూఖ్ నటించిన డిడిఎల్‌జే .. కుచ్ కుచ్ హోతా హై వంటి రొమాంటిక్ లవ్ స్టోరి సినిమాలను చూస్తానని తెలిపింది. బాలీవుడ్ లో రొమాన్స్ జానర్ కి పిచ్చి అభిమానిని అని కూడారకుల్ వెల్లడించింది. సినిమా అభిమానిగా అన్ని జానర్ల సినిమాలను చూస్తానని తెలిపింది. అలాగే మ్యూజిక్ క్యాసెట్లు కొనడాన్ని కూడా ఇష్టపడతానని వెల్లడించింది.

